ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 14, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు





## బ్యాలెట్ పేపర్ ముద్రణకు ఫిబ్రవరి 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

9వ పేజీలో...




2వ పేజీలో...

# చల్లబడ్డ పొలిటికల్ హీట్



- చట్టబద్ధత కల్పించాకే ఎన్నికలు
- ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి సర్వే
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయం
- బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించనున్న బిల్లు
- స్థానిక సంస్థల ఎన్నికలు మరింత జాప్యం

ఈనెల 15న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేస్తారని ఇక ఎన్నికలకు సిద్ధం కావాలని వివిధ పార్టీల శ్రేణులు సమయతమవుతున్న తరుణంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఒక్కసారిగా పొలిటికల్ హీట్ చల్లబడింది. కొద్దిరోజులుగా వివిధ పార్టీల నాయకులు గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు. రిజర్వేషన్లు ఖరారు కాగానే స్థానిక సమరంలోకి దూకాలని సత్తా చాటాలని వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ వచ్చారు. అన్ని రకాలుగా స్థానిక సమరానికి సిద్ధమవుతున్న వివిధ పార్టీల నాయకులకు ప్రభుత్వ తీసుకున్న నిర్ణయం ఉత్కంఠకు ఫుల్ స్టాప్ పెట్టింది. ఓటర్ల జాబితాల, పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రకటించారు. ఎన్నికల సిబ్బందిని నియమించి శిక్షణ కూడా ఇచ్చారు. ఇక ఎన్నికలు జరగటం ఖాయం అనుకున్న తరుణంలో మరో విడత కుల గణన సర్వే నిర్వహణకు సర్కారు నిర్ణయించడం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కు చట్టబద్ధత కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ప్రకటించడంతో ఒక్కసారిగా ఎన్నికల వాతావరణం చల్లబడింది.

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రభాతవార్త

మరో విడత రాష్ట్రంలో కుల గణన సర్వే ఈనెల 16 నుంచి 28 వరకు చేయనున్నారు. సర్వేలో పాల్గొనని వారు జరగనున్న సర్వేలో పూర్తి సమాచారాన్ని అందజేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు గాను చట్టబద్ధత చేయాలని ప్రభుత్వం భావించటంతో స్థానిక సమరానికి బ్రేక్ పడింది. జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. ఆ తర్వాత పార్లమెంటులో బిల్లు ఆమోదం కావాల్సి ఉంది. ఈ క్రమంలో కొంత సమయం పట్టే అవకాశం ఉండడంతో స్థానిక ఎన్నికలు మే లేదా



## 19 మంది మావోయిస్టులు.. లొంగుబాటు

- -సత్ఫలితాలు ఇస్తున్న ఆపరేషన్ చేయూత
- -అనూహ్యంగా మావోయిస్టుల్లో మార్పులు
- -జనజీవన స్రవంతిలో కలిసేందుకు మొగ్గు
- -మావోయిస్టు రహిత భద్రాద్రికి సీఆర్‌పీఎఫ్ సేవలు అభినందనీయం
- -జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

భద్రాచలం, ప్రభాతవార్త : ఆపరేషన్ చేయూత సత్ఫలిస్తున్నాయని, అనూ హ్యంగా మావోయిస్టుల్లో మార్పులు వస్తున్నాయని, కాలం చెల్లిన సిద్ధాంతాలతో ఒరిగేది ఏమీ లేదని గ్రహిస్తున్నారని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 19 మంది మావోయి స్టులు లొంగి పోయిన సందర్భంగా గురువారం భద్రాచలంలో ఏఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్‌రాజ్ ఏర్పాటు చేసి లొంగిపోయిన మావోయిస్టులు వివరాలను వెల్లడించారు.

16 లో..

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి

- - విద్యుత్ సంస్థ ఆస్తులను కాపాడే బాధ్యత మీది...
- - పోలీస్ శాఖ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి
- - ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయాలి
- - ట్రాన్స్‌ఫార్మర్లకు బోల్టులతో పాటు వెల్డింగ్ వేయాలి
- - చోరీల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు
- - కాపర్ వైర్లు కనపడితే కఠిన చర్యలు
- - కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్

కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, కిందిస్థాయి సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి సంస్థ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సూచించారు. గురు



2వ పేజీలో...

వారం విద్యుత్ శాఖ అధికారులతో డిఎస్పీ కార్యాలయంలో సమీక్షించారు. ఇటీవల కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలో ట్రాన్స్ఫార్మర్ల చోరీలు జరుగుతున్న సంఘటనపై ఆయన విద్యుత్ శాఖ అధి కారులు,



## ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

9వ పేజీలో...

# చల్లబడ్డ పొలిటికల్ హీట్

(మొదటి పేజీ తరువాయి..)

జూన్ మాసాల్లో జరగవచ్చని భావిస్తున్నారు. ఎన్నికల ముందు బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలుపుకునేందుకే రిజర్వేషన్లు అమలు చేస్తూ చట్టబద్ధత కల్పించేందుకు కృషి చేస్తుంది. గత పాలకులు బీసీలను మోసం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ మాత్రం బీసీలకు ఇచ్చిన హామీని నిలుపుకునేందుకు సర్వశక్తుల ప్రయత్నం చేస్తుంది. రాష్ట్ర జనాభాలో 56.33 బీసీలు ఉన్న నేపథ్యంలో వారిని విస్మరించవద్దని ప్రభుత్వం భావిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రభావము ఉంటుంది అనేది చెప్పక తప్పదు. ఈ క్రమంలోనే బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సమరంలోకి దూకుదామని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంది. 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలకే పరిమితం చేయకుండా విద్య ఉద్యోగ పరంగా కూడా రిజర్వేషన్లు అమలు చేసేలా చట్టబద్ధత కల్పించేలా కాంగ్రెస్ ప్రయత్నిస్తుంది. ఈ మేరకు కేంద్రంపై ఒత్తిడి తేనుంది. రిజర్వేషన్ల చట్టబద్ధతకు అసెంబ్లీలో బిల్లును ఆమోదించి తమిళనాడు రాష్ట్ర తరహాలో తొమ్మిదో షెడ్యూల్లో ఈ అంశాన్ని పొందుపరచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో జరిగిన చర్చల అనంతరము అభిప్రాయాలను సేకరించిన తర్వాతే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించారు. ఓబీసీల కలను కూడా నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము కృషి చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో జాప్యం జరుగుతుండడంతో కేంద్రం నుంచి గ్రామపంచాయతీలకు రావలసిన నిధులు ఆగిపోయాయి. ఎన్నికల నిర్వహణలో ఆలస్యం అవుతున్న కొద్దీ మరింత భారం పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం భారం పడిన పర్వాలేదు కానీ బీసీలకు ఇచ్చిన మాట నిలుపుకునేందుకు చర్యలు తీసుకుంటుంది. సమగ్ర ఇంటింటి కుల గణన సర్వే మరోసారి చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించడంతో బీసీ నాయకులు స్వాగతిస్తున్నారు. ప్రభుత్వము బీసీల పక్షాన ఉండటము హర్షించదగ్గ విషయం అంటున్నారు. ఈనెల 16 నుంచి 28 వరకు మరోసారి జరిగే కులగనన సర్వే మూడు పద్ధతుల్లో వివరాలను నమోదు చేయనున్నారు. టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోవచ్చు. మండల కార్యాలయాల్లో ప్రజా పాలన అధికారుల వద్ద ఆన్లైన్లో కుటుంబ వివరాల నమోదుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి చెప్తే అధికారులు ఇళ్లకు వెళ్లి వివరాలు నమోదు చేస్తారు. వివరాలు ఇవ్వని వారికి మరో విడత కుల గణన సర్వే ఎంతగానో ఉపయోగపడుతుంది. కాగా డెడికేటెడ్ కమిషన్ సైతం నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. నివేదిక ఆధారంగా ప్రభుత్వము రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకొని ఎన్నికల సంఘానికి నివేదిక ఇవ్వాలి. ఈ నేపథ్యంలో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధత ఇచ్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎన్నికల నిర్వహణకు ఆలస్యం కానుంది. ప్రస్తుతము పరిస్థితులను గమనిస్తే వార్షిక పరీక్షల సీజన్ నడుస్తుంది. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయి. మార్చి 5 నుండి ఇంటర్ థియరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మరోవైపు పదవ తరగతి ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ జరుగుతుంది. మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు పూర్తయ్యేసరికి ఏప్రిల్ మొదటి వారం అవుతుంది. ఆ తర్వాత మిగిలిన తరగతుల విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరుగుతాయి. ఉపాధ్యాయులంతా పరీక్షల నిర్వహణలో బిజీగా ఉంటారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించటము కొంతమేరకు ఇబ్బందిగానే ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మే జూన్ మాసాల్లో ఎన్నికలు నిర్వహించడమే సమంజసమని అంటున్నారు. ఇక కొత్త పాలకవర్గాలు కొలువుతీరేవరకు ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగుతుంది.



# ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

పరిచేయాలన్నారు. మీకు పోలీస్‌శాఖ తరపున సహాయ సహకార ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. తమ పరిధి కాకపోయినా సరే కచ్చితంగా సిబ్బంది ట్రాన్స్ఫార్మర్లను పర్యవేక్షించాలని, ఏదైనా ఇబ్బందులు సమస్యలు తగిలితే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాల్సిన పూర్తి బాధ్యత మీ అందరిపై ఉందని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ తరపున పాత ఇరుప దుకాణాలు తనిఖీ చేస్తుంటామని, ఎక్కడైనా కాపరు వైర్లు కొంచెం కనపడినా సరే వెంటనే అనుమానితులుగా అదుపులోకి తీసుకొని పూర్తి విచారణ చేపట్టి చోరీలు జరగకుండా నియంత్రించేందుకు తమ వంతు కర్తవ్యం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

### – చోరీల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు

రైతుల పంట పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు తరచుగా చోరీలకు గురవుతున్న నేపద్యంలో డీఎస్పీ ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా చోరీల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అయితే తరచుగా చోరీలు జరగడానికి కారణంగా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఎలాంటి రక్షణ పెన్సింగ్ లేకపోవడం అని, ఇక నుంచి అన్ని ట్రాన్స్‌ఫార్మార్లకు పెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్లకు బోల్టులు వేయడంతో పాటు వెల్డింగ్ చేయాలని అన్నారు. దీనివల్ల ఎక్కడైనా చోరీకి ప్రయత్నించే సమయంలో దొంగలకు ఈజీగా కాకుండా కొద్దిసేపు కష్టంగా ఉంటే ఆ సమయంలో ఎవరైనా చూసీ పోలీసులకు సమాచారం అందించడం వల్ల ఇలాంటి చోరీల నియంత్రణ కోసం చర్యలు తీసుకుంటామన్నారు.

### – కాపర్ వైర్లు కనపడితే కఠిన చర్యలు

చోరీల నియంత్రణలో భాగంగా పోలీసు శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని డీఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్‌శాఖ తరపున అన్ని స్క్రాబ్ దుకాణాల్లో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా, ఎవరి వద్ద అయినా కాపర్ వైర్లు ఉంటే వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించడం జరుగుతుందని అన్నారు.

### చోరీలను నియంత్రిస్తాం

ఏడడుగుల కంటే పైకి ఎత్తుగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు, పెన్సింగ్ ఏర్పాటు చేయాలి. విఇద్యుత్ లైన్‌మెన్‌తో రైతులను సమన్వయం చేసుకుంటు నిఘాను ఏర్పాటు చేసుకోవాలి. చోరీకి పాల్పడిన వ్యక్తి ఇనుప సామాన్లు వాళ్లకి, హైదరాబాద్‌లో అమ్మినా సరే తీగలాగి అందర్ని జైలుకు పంపుతామని అన్నారు. అమ్మిన వారిని, కొన్న వారిని అందరినీ పట్టుకుంటామని, దీనికి ఎవరైనా సహకారం చేసినా కూడా ఎవరినీ వదిలిపెట్టమని అన్నారు. ఇప్పటికే సుమారు 30 పైగా ట్రాన్స్‌ఫార్మర్లు పోయాయని, ఇక నుంచి ఇలాంటి సంఘటనలు జరగకుండా అందరూ సమిష్టిగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ కరుణాకర్, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకోవాలి

**రైతులకు రుణమాఫీ చేయాలి**

**మిర్చి కింటాకు 35000 చెల్లించాలి..**

**ఖమ్మంలో మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలి..**

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్**



రఘునాధపాలెం ఫిబ్రవరి 13 ప్రభాత వార్త

ఆరుగలం కష్టపడి పండించిన రైతుకు గిట్టుబాటు ధర లేక అన్ని రకాల నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు రఘునాథపాలెం మండలం రాంఖ్యా తండాలో రైతుల,పార్టీ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్చి దిగుబడి రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని పండిన కాసింత పంటను మార్కెట్ కు తీసుకొస్తే సరైన ధర నిర్ణయించకుండా జెండా పాటలు నిర్వహిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం మార్కెట్ కు రైతుల తీసుకొచ్చిన పంటలను దళారీలు వ్యాపారులు సిండికేట్ గా మారి రైతన్న అన్ని రకాలుగా నష్టపెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కింటా మిర్చికి 35 వేల రూపాయలు చెల్లించాల్సి ఉండగా జెండా పాటని 12 వేలకు మించి తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. రైతుల వద్ద నుంచి కమిషన్ కూడా అధికంగా దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు ఖమ్మం జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో మిర్చి సాగు చేస్తున్న నేపథ్యంలో ఈ జిల్లాకు మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని మార్కెబ్డ్ ద్వారా అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఆయనకు కోరారు.

భారత రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని కేంద్రం తీసుకొచ్చిన ఈ వ్యవసాయ మార్కెటింగ్ విధానం కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని దీని స్థానం లో రైతులు వినియోగదారులు ప్రయోజనాలు కాపాడే ఒక సమగ్రమైన మార్కెటింగ్ విధానాన్ని రైతు సంఘాలు నిపుణులు రాష్ట్ర ప్రభుత్వాలకు సంప్రదించి తీసుకురావాలని సూచించారు కేంద్రం తీసుకొస్తున్న కొత్త వ్యవసాయ మార్కెటింగ్ విధానం రైతుల హక్కులను ముప్పుగా మారుతుందని ఆయన రెండు లక్షల రుణమాఫీ అనేక వేలాది మంది రైతులకు ఇంకా అమలు కాలేదని దీంతో వారు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే రెండు లక్షల వరకు రైతులకు ఉన్న రుణాలను మాఫీ చేసేందుకు ప్రయత్నించాలని కోరారు.

ఈ సందర్భంగా అన్నారు చిలుకూరి బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై దాడి చేసిన ఉన్మాదులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన ప్రభుత్వానికి సూచించారు ఇందిరమ్మ ఇండ్లు 6 పథకాల అంశాలపై రీ సర్వే నిర్వహించి ఇందిరమ్మ కమిటీల ప్రమేయాన్ని లేకుండా నిజమైన అర్హులకు ఈ పథకాల అందించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో పిఓడబ్లు జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి మాస్ లైన్ మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, రైతు సంఘం నాయకులు ధరావత్ లక్ష్మణ్ పాప రావు వెంకన్న ప్రేమ్ సింగ్ పాల్గొన్నారు.

## ముదురుతున్న ఓట్ల అభ్యంతరాల వివాదం

### -హైకోర్టును ఆశ్రయించిన 81మంది బాధితులు

### -కొనసాగుతున్న ఓట్ల అభ్యంతరాల విచారణ



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):*

స్థానికంగా ఉండటం లేదనే కారణంతో ఇరువర్గాలు పోటీలు పడి ఓట్లను తొలగించాలని పరస్పరం ఫిర్యాదు చేసుకున్న సంఘటన ముజ్జుగూడె ం, తిరమలాపురంతండా గ్రామాలలో నెలకొంది. స్థానికంగా ఉండని వారి ఓట్లను తొలగించాలని ఇరువర్గాలు ఫిర్యాదులు చేసుకున్నారు. ఈ విషయమై గత మూడు రోజులుగా స్థానిక మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు విచారణ జరుపుతున్నారు. ముజ్జుగూడెంకు చెందిన ఓటర్ల విషయంలో ఇరువర్గాల వారు బలప్రదర్శన నిర్వహించారు. అరుపులు, కేకల నడుమ విచారణ సాగింది. గురువారం ముజ్జుగూడెం గ్రామంకు చెందిన అభ్యంతరాల పై తహసీల్దార్ బి.మాణిక్యరావు విచారణ చేపట్టారు. కాగా, గ్రామానికి చెందిన 81మంది ఓటర్లు తమ ఓటు హక్కును తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని హైకోర్టును ఆశ్రయించారు. తహసీల్దార్‌కు నోటీసులు అందాయి. పూర్తి వివరాలను అందించాలని హైకోర్టు తహసీల్దార్‌ను ఆదేశించారు. గ్రామంలో ఓట్ల అభ్యంతరాల విషయంలో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విచారణ ఇంకా కొనసాగుతుంది. ఇది ఇలా ఉంటే తిరుమలాపురంతండాకు చెందిన ఓట్ల అభ్యంతరాల విచారణ జరుగుతుండగా ఇరువర్గాల వారు రాజీ పడి చేసిన ధరఖాస్తులను ఉపసంహరించుకున్నారు. దీంతో గ్రామంలో ఓట్ల అభ్యంతరాల వివాద ం ముగిసింది. ప్రస్తుతం ముజ్జుగూడెంలో ఓట్ల అభ్యంతరాల వివాదం తారా స్థాయికి చేరింది.

## మహాధర్నా జయప్రదం చేయండి

*కూసుమంచి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :*

మిర్చిరైతులకు క్వింటాకు రూ.25వేలు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 17న చేపట్టే మహాధర్నా జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల



నన్మాతరావు పిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. రైతు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలేక అప్పుల ఊబిలో తెలంగాణ రైతులు ఊగిసలాడుతున్నారని, ప్రభుత్వం వెంటనే రైతులకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను విస్మరిస్తున్నాయని విమర్శించారు. మార్క్‌ఫెడ్ నుంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రైతుసంఘం మండల అధ్యక్షుడు తోటకూరి రాజు, మండల కార్యదర్శి బిక్కసాని గంగాధర్, మండల కమిటీ సభ్యులు కంచర్ల జగన్మోహన్‌రెడ్డి, నెలూర్లరి వెంగళరావు, ఊడుగు వెంకన్న, మూడు గన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా పూర్తిస్థాయిలో చెల్లించాలి

*కూసుమంచి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చెల్లిస్తున్న రైతు భరోసా సాయం పూర్తిస్థాయిలో చెల్లించాలని బీజేపీ ఖమ్మంజిల్లా నాయకులు గుండా ఉపేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతులకు చేసే పెట్టుబడి సాయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు పెడుతుందని గురువారం ఆయన ఒ ప్రకటనలో విమర్శించారు. గత రెండు రోజులుగా రైతుల ఖాతాలలో జమఅవుతున్న రైతుభరోసా నిధులు కోతలు పెడుతూ ఇష్టారాజ్యంగా జమచేస్తుందని దుయ్యబట్టారు. అసలే పండిన పంటకు గిట్టుబాటు ధరలేక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం రైతును నిట్టనిలువున దోపిడీ చేస్తుందని దుయ్యబట్టారు. పాలేరు నియోజకవర్గంనుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి తక్షణమే రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే చర్యలు తీసుకోకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

## సివిల్ సప్లై హమాలీలకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

ఇల్లందు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం సింగరేణి, జెసిసి, కార్మికుల మస్టర్ అడ్డాల వద్ద మహాసభ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు, పాయం వెంకన్న మల్లెల వెంకటేశ్వర్లు, పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణను చేసి నాలుగు లేబర్ కోడ్స్ కు రూల్స్ పార్లమెంట్లో ఆమోదం పొందబోతోంది, ఆమోదం పొందితే, 8గంటల పని ఉండదు సమ్మె హక్కు ఉండదు అసలే కార్మికులకు ఉద్యోగ భద్రత లేదు, ఆమేరకు అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్య పెలం మీదనుండి పొయ్యిలోకి జారినట్టు ఉంటదన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కార్మికుల జీతాలు పెంచేందుకు, ఎందుకు జాప్యం చేస్తున్నారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ జీతాల పెంపుతో ఈ రాష్ట్ర బడ్జెట్ కాంట్రాక్ట్, కార్మికులకు అవసరం లేదన్నారు వెంటనే జీతాల సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. శ్రీ ప్రచారంలో పి ఎస్ సి డబ్ల్యూ యు ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు, టియుసిఐ ఇల్లందు ఏరియా నాయకులు, బోళ్ల సీతారాములు బొల్లి రవి గట్టు ఎలేందర్, మోటం,సంపత్ సందీప్ వారా శ్యామ్, పవన్ కళ్యాణ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కూలీలతో ఉన్న ఆటోను ఢీకొన్న ట్రాక్టర్

### - ఒకరు మృతి.. ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు...



*పెనుబల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

కూలీలతో ఉన్న ఆటోను ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా, ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పెనుబల్లి మండలం, కందిమళ్ళ వారి బంజర గ్రామానికి చెందిన 13 మంది





పొట్టకూటి కోసం మొక్కజొన్న పిలకలు తొలగించేందుకు ఉదయాన్నే చిన్నమ్మగూడెం మీదుగా చంద్రుగొండకు బయలుదేరారు. బయ్యన్నగూడెం గ్రామ పరిధిలోని నాయకులగూడెం గ్రామ సమీపంలో ఎదురుగా కంకర లోడుతో వస్తున్న ట్రాక్టర్ ఆటోను బలంగా ఢీకుంది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న తుమ్మలపల్లి మురళి, బత్తుల వెంకమ్మ, కంపా మారమ్మలు తీవ్రగా గాయపడ్డారు. స్థానికులు 108 వాహనంలో క్షతగాత్రులను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో ఆటోలో 13 మంది కూలీలు ప్రయాణిస్తున్నారు. తీవ్రంగా గాయపడిన తుమ్మలపల్లి మురళి (25) ఆసుపత్రికి చేరుకున్న కొద్ది సేపటికే చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తండ్రి రెండు నెలల క్రితమే గుండెపోటుతో మృతిచెందాడు. తండ్రి చనిపోవడంతో తల్లి విజయకుమారిని, మతి స్థిమితం సరిగా లేని సోదరుడు రామకృష్ణలను కూలి పనులకు వెళుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భర్తను కోల్పోయిన రెండు నెలలకే తల్లికి, మతిస్థిమితం లేని రామకృష్ణకు ఆసరాగా ఉంటాడనుకున్న పెద్దకొడుకు రోడ్డు ప్రమాదంలో కళ్ళముందే మృత్యువు కబళించడంతో మృతుడి తల్లి విజయకుమారి గుండెలు పగిలేలా రోధిస్తున్న తీరు చూపరులను కలిచివేసింది.

## నేరాలు-దారుణాలు

టేకులపల్లిలో సబ్ మార్కెట్ యార్డ్ కొనుగోలు కేంద్రం...ఈనెల 17 నుంచి ప్రారంభం.... టేకులపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలో ఈనెల 17 నుంచి టేకులపల్లి సబ్ మార్కెట్ యార్డ్ లో మిర్చి పంట, కొనుగోలు చేయడం జరుగుతుందని ఇల్లందు మార్కెట్ సెక్రెటరీ నరేష్ తెలిపారు. టేకులపల్లి మండల రైతులకు మంచి అవకాశం అని టేకులపల్లిలో సబ్ మార్కెట్ యార్డ్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. మండలంలోని రైతులు మార్కెట్ యార్డ్ ను వినియోగించుకోవాలని తెలిపారు. మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం టేకులపల్లి మండల వ్యాప్తంగా జీబులో ప్రచారం నిర్వహించారు. మార్కెట్ సిబ్బంది రంజిత్, మధు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలు ఆర్థికంగా రాణించాలి: కమిషనర్



*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

మహిళా సంఘాలు బ్యాంకులు అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ప్రతిపత్తి తో ఆర్థికంగా రాణించాలని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీ శక్తి భవనంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు మహిళా గ్రూపులకు 10 లక్షల వరకు మాత్రమే రుణాలు అందించే వారన్నారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో 20 లక్షల వరకు రుణాలు అందించినున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు రుణాలు తీసుకుని స్వయం ఉపాధికి సంబంధించిన వేద వ్యాపారాలను చేసుకోవాలని ఆర్థికంగా రాణించాలని సూచించారు. ఈ సదస్సులో యూనియన్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో హామీల అమలుకై భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి.రాజుద్దీన్. ఇఫ్టు జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్ కోరారు. గురువారం సిహెచ్ పి రైల్వేసైడింగ్, కోల్ శాంపిల్. డిపార్ట్మెంట్ల మీద ప్రచారం నిర్వహించారు . 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బస్సు ఫ్రీ పథకం తప్పితే మిగతా ఏ ఒక్కటీ అమలు చేయలేదని కార్మికులకు ఇచ్చిన హామీలను నట్టేట ముంచిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఈనెల 20న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు సింగరేణి కాంట్రాక్ట్ .ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని సమాన పనికి సమాన వేతనం ఇస్తామని ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని స్థలాలు లేని వారికి ఇంటి స్థలం ఇస్తామని మీడియా తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఇచ్చిన హామీని విస్మరించాయని వారు గుర్తు చేశారు. .ఈ కార్యక్రమంలో ఇఫ్టు జిల్లా నాయకులు మోహన్ రావు. మహేందర్. సింగారపు శ్రీనివాస్. సాయికుమార్. జి రమేష్. శివకుమార్. శ్రీను. జి గణేష్. పాల్గొన్నారు.

## నల్ల బెల్లం పట్టివేత.

*ముదిగొండ ప్రభాతవార్త 13.*

మండలంలోని న్యూ లక్ష్మీపురం గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా అశోక్ లైలాండ్ రావడంతో తనిఖీ చేయగా ట్రక్కులు నిషేధిత 30 కింటల నల్ల బెల్లం 12 కిలోల తెల్ల పటికను నీ పోలీసులు గుర్తించారు. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి నుంచి మహబూబాద్ జిల్లా కొరవికి తరలిస్తున్నారని దీని విలువ రూ 1,80,880. ఉందని అక్రమంగా నల్లబెల్లం తరలిస్తున్న డ్రైవర్ ఆడియల అనిల్ తో పాటు వాహన యజమాని, కొరవికి చెందిన నల్లబెల్లం వ్యాపారి వెంకట్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న ఎస్సై అనంత రాములు, హెడ్ కానిస్టేబుల్ ఖలీల్, కానిస్టేబుల్ ఉపేందర్, ను సిఐ మురళి అభినందించారు.




## సంత్ శ్రీసేవా లాల్ మహారాజ్ జయంతిని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలి

**-మాజీ ఎంపీ సీతారాంనాయక్**

సారపాక, ప్రభాతవార్త :



అక్టోబర్ 5, 2024న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహారాష్ట్రలోని పౌరాదేవిలో ఉన్న దివ్య క్షేత్రం – జగదాంబ మాత, సంత్ శ్రీ సేవాలాల్, రామ్ రావు మహారాజ్ స్థలాన్ని సందర్శించి సభలో బంజారాల వేల సంవత్సరాల సాంస్కృతిక వారసత్వం, వీరయోధుల కథలు, ఆధ్యాత్మిక గురువుల సేవలను ప్రపంచానికి పరిచయం చేయడం ఒక చారిత్రక ఘట్టంగా నిలిచిందని మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారాంనాయక్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని కేంద్రప్రభుత్వం అధికారికంగా ప్రకటించి నిర్వహించాలని నావంతుగా సుదీర్ఘకాలంగా చేస్తున్న ప్రయత్నములో భగసంగా సంభంధిత కల్చరల్ శాఖ మంత్రి షేఖావత్ ఎంపీలతో కలిసివినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఇది సాధించడానికి ఎంపీగా ఉన్న కాలం నుండి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఎన్‌సీఎస్టీ సభ్యులు హుస్సేన్ నాయక్, రాష్ట్ర ఎస్టీ మోర్చా ప్రెసిడెంట్ కళ్యాణ్ నాయక్, రవి నాయక్ ఉన్నారు.

## నాగులమ్మ ఆలయ ధ్వజ స్థంభ ఆవిష్కరణలో పాల్గొన్న రేగా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో వెలసిన గిరిజన ఇలవేల్పు శ్రీ సమ్మక్క సారక్క సన్నిధిలో జరుగుతున్న మినీ మేడారం జాతర సందర్భంగా ఆలయ అనుబంధ నాగులమ్మ అమ్మవారి దేవాలయం వద్ద ధ్వజస్తంభ ఆవిష్కరణ కార్యక్రమం నకు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ మాజీ విఫ్, పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరయ్యారు. దేవాలయం వద్దకు చేరుకున్న ఈయనకు ముందుకు దేవాలయ నిర్వహకులు, పండితులు వేదమంత్రాలు, భాజా భజంత్రీలతో స్వాగతం పలికారు. సమ్మక్క సారలమ్మ వారి గద్దెలను సందర్శించి అమ్మవారులకు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో రేగా కాంతారావును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కణితి రాముడు, కో. కన్వీనర్ ఎస్కే జానీ పాషా, మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి, ఆలయ దేవర బాలలు సోడే శాంతమ్మ, మడకం అచ్చమ్మ, తిమ్మ శాంతమ్మ, ఆలయకమిటి సభ్యులు అపక వీర్రాజు, మడకం ప్రసాద్, కారం వెంకటేశ్వర్లు, సోడే రామారావు, సోడే ధర్మయ్యరామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం కన్వీనర్ అకోజు సునీల్, మాజీ సర్పంచ్ లు సరియం సీతారామ్, మండల నాయకులు దామెర్ల శ్రీనివాసరావు, వాగే వెంకటేశ్వర్లు, కాలవ పూర్ణయ్య, జుంజురి జయసింహా, నుపా సీతయ్య, కొరస నరసింహారావు, సుమంత్, కుమ్మరికుంట సూర్య, పాల్గొన్నారు.



## చెల్లని చెక్కు కేసులో ముద్దాయికి జైలుశిక్ష,జరిమానా

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

చెల్లని చెక్కు కేసులో ముద్దాయి వరక శ్రీనివాసరావుకి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.3లక్షల నష్టపరిహారం విధిస్తూ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి.శివ నాయక్ తీర్పు వెలువరించారు. పూర్తి వివరాల్లోకి వెళితే ముద్దాయి వరకా శ్రీనివాసరావు (ఎటపాక గ్రామం) తన సొంత ఖర్చుల నిమిత్తం రూ.3 లక్షలను విక్టిమ్ ప డిగా రాజేందర్ రెడ్డి వద్ద చెక్కును హామీగా ఇచ్చి డబ్బు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో సదరు విక్టిమ్ రాజేంద్రరెడ్డి నిర్ణిత గడువు లోగా ముద్దాయి వరకా శ్రీనివాసరావు డబ్బులు చెల్లించని, యెడల హామీగా ఇచ్చిన చెక్కును బ్యాంకు నందు డెబిట్ చేశారు. ఆ చెక్కు ఇచ్చిన అకౌంట్ నందు డబ్బులు లేకపోవడంతో ఆ చెక్కు కాస్త బౌన్స్ అయింది. ఆ చల్లని చెక్కును పడిగా రాజేంద్రరెడ్డి సీనియర్ లాయర్ రావి రామ్మోహన్ రావు ద్వారా చెక్ కేసు కోర్టు నందు వేయగా తుది తీర్పు గురువారం వెలువడింది.

## హెల్మెట్ భారం కాదు .. భరోసా

**-డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించిన ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



హెల్మెట్ భారం కాదు .. భరోసా అని గురువారం స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవర్లతో, లైసెన్స్ కోసం వచ్చిన నూతన డ్రైవర్‌లతో మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత ఒక నినాధం కాదని ఒక జీవన విధానం అని అన్నారు. డ్రైవర్లు విధినిర్వహణలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలను నడపొద్దని, విధిగా సీటుబెల్టు ధరించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు అతి జాగ్రత్తగా ఉండాలని వాహనం యొక్క పూర్తి కండిషన్ చెక్ చేసుకున్న తర్వాతనే నడపాలని ఏమాత్రం సమస్య ఉందని, అనిపించినా వెంటనే పరిష్కరించుకున్న తర్వాతనే వాహనాన్ని నడపాలని అన్నారు. మైనర్లకు ఎట్టిపరిస్థితుల్లో వాహనాలను నడపడానికి ఇవ్వవద్దని సూచించారు. అనునిత్యం రోడ్లపైకి లక్షల్లో వాహనాలు వస్తుంటాయని ఏమాత్రం అప్రమత్తంగా ఉన్నా ప్రాణాలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందని అన్నారు. అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపడం పెద్ద నేరమని తప్పకుండా లైసెన్సు పొందిన తర్వాతనే వాహనాలను నడపాలని సూచించారు. వాహన ఓనర్లు కూడా డ్రైవర్లను నియమించుకునే ముందు లైసెన్సులను పరిశీలించిన తర్వాతనే నియమించుకోవాలని సూచించారు. డ్రైవర్లు, ఓనర్లు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 17న కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా వృక్షార్చన కార్యక్రమం

**-పోస్టర్ విడుదల చేసిన బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఫిబ్రవరి 17న తెలంగాణ రాష్ట్రంలో హరితసేన ఆధ్వర్యంలో వృక్షార్చన కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్క గులాబీ సైనికుడు, కేసీఆర్ అభిమానులు ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటాలని తెలంగాణని హరితవనంగా మార్చాలని బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపునిచ్చారు. వృక్షార్చన వాల్ పోస్టర్లను స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, హరితసేన నియోజకవర్గ నాయకులు కీసర యువరాజు నాయకుల గుంజ ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, రోహిత్ పాషా, లంకపల్లి విశ్వనాద్ పాల్గొన్నారు.

## ఘనంగా సరోజిని నాయుడు జయంతి వేడుకలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :



టిఎన్జీవోస్ ప్రెసిడెంట్, సెక్రెటరీ డెక్క నరసింహారావు గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో 146వ సరోజినీ నాయుడు జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే ఈరోజు స్వాతంత్ర ఫలాలు భారత పౌరులైన మనము అనుభవిస్తున్నామని తెలుపుతూ, మహిళా హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వారిలో సరోజిని నాయుడు గారు అగ్రగన్యులని తెలుపుతూ, ప్రతి ఒక్క భారతీయ పౌరుడు వారిని సందర్భోచితంగా మననం చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, శ్రీనివాస్, అంజిబాబు, హరీష్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో గల నాగులమ్మ దేవాలయం వద్ద ధ్వజస్థంభం ప్రతిష్టకు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. దేవాలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యేకు పండితులు వేదమంత్రాలతో స్వాగతం పలకగా, దేవాలయం నిర్వహకులు శాలువాతో సన్మానించారు. అనంతరం నాగులమ్మ దేవతన, సమ్మక్క సారాలమ్మ దేవతులకు పూజలు నిర్వహించారు. మండలకాంగ్రెస్ అధ్యక్షులు లంక అబ్బులు, నాయకులు, మాజీ సర్పంచ్ మట్టాశివాజీ, కుంజా శ్రీను, తోటమళ్ళ సుధాకర్, అపకా శ్రీను, కోడి చంటి, లంక సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## డయాలసిస్ పేషెంట్ కు చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్ ,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త:

మండల పరిధిలోని వేపలగడ్డ పంచాయతీ కొమ్ము నగిరి పేట గ్రామంలో కిడ్నీ సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న డయాలసిస్ పేషెంట్ బాడిష బాలకృష్ణ అనే రోగికి మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ గురువారం 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గత మూడు సంవత్సరాల నుండి కిడ్నీలు రెండు పనిచేయకుండా ఉండటంతో వారానికి మూడుసార్లు డయాలసిస్ చేయిస్తూ జీవితాన్ని నెట్టుకొస్తున్నాడని. అప్పులు చేసి లక్షల రూపాయలు వైద్యం చేయించిన పూర్తిస్థాయిలో జబ్బు తగ్గకపోవడంతో ఒక్కొక్క సందర్భంలో కనీసం డయాలసిస్ చేయించటానికి ఆటోకి డబ్బులు లేని పరిస్థితిలో ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తు గడిపిన రోజులు ఉన్నాయని బాధితుడి భార్య నాగేశ్వరి కన్నీరు పెట్టుకుంటూ పెట్టుకుంటూ విలపించారు. బంజర్ గ్రామానికి చెందిన చేయూత ట్రస్టు దృష్టికి సమాచారం అందగానే మానవత్వంతో చేయుత ట్రస్ట్ ముందు అడుగులు వేసి ఆర్థిక సహాయం అందించారు. ట్రస్ట్ వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపటానికి విద్య వైద్య రంగాలను ఎంచుకొని తమకే చేతనైన సహాయం అందిస్తూ తెలిసిన వారి చేత కూడా సహాయం అందించే విధంగా కృషి చేస్తూ బాధిత కుటుంబాలకు అండగా నిలబడుత హా చేయూత అడుగులు వేస్తుందని అన్నారు. వైస్ చైర్మన్ కైపు నాగిరెడ్డి, గౌరవాధ్యక్షులు (కెవి) కె.వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, సహాయ కోశాధికారి గాది నర్సిరెడ్డి, సభ్యులు కె. చిన్న నాగిరెడ్డి, కే. వెంకట్ రెడ్డి, సెనగ మల్లేశ్వరరావు, తదితరులున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

<u>*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*</u> స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆనంద ఖనిలోని ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల స్టేజ్ 1



రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల అధికారులందరూ శిక్షణా కార్యక్రమంలో అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించుకొని, ఎటువంటి సందేహాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మాట్లాడుతూ... మండల స్థాయిలో పిఓ లకు ఏపీవోలకు త్వరలోనే శిక్షణను అందిస్తామని, మండల స్థాయి అధికారులు అందరూ సంబంధిత శిక్షణను పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా పంచాయతీ ఎన్నికల ట్రైనింగ్ నోడల్ అధికారి నగిన సతీష్ కుమార్ మాట్లాడుతూ... కొత్తగూడెం డివిజన్, భద్రాచలం డివిజన్ లో ఉన్న 409 మంది రిటర్నింగ్ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఈరోజు ఇక్కడ శిక్షణ జరుగుతుందని, డివిజన్ వారీగా ఏర్పాటు చేసిన వాట్సప్ గ్రూపులలో సంబంధిత ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు జాయిన్ అయి, గ్రూపులో వారికి వచ్చేటువంటి సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్, రమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్.కె. సైదులు, నాగరాజశేఖర్, మాస్టర్ ట్రైనీలు సాయి కృష్ణ, శ్రీనివాసరావు, చలపతి రాజు, దుర్గ శైలజ, స్వరూప్ కుమార్, బి.వి.ఎల్.కుమార్, ఆనంద్ కుమార్ స్వామి, వరప్రసాద్ పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో మూడు చెక్ పోస్ట్ ల ఏర్పాటు

## - కలెక్టర్ జితేష్ వి పాటిల్

<u>*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*</u> ఇతర రాష్ట్రాలలో హైలీ పాథోజెనిక్ ఏవియన్ ఇన్ఫ్లూయెంజా కేసులు నమోదవుతున్న నేపథ్యంలో దానిని వ్యాప్తిని నిరోధించేందుకు, ముందస్తు చర్యల్లో భాగంగా మన జిల్లాకు ఆంధ్రప్రదేశ్, చత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి కోళ్ల దిగుమతి అరికట్టేందుకు అశ్వరావుపేట, దమ్మపేట మండలం అల్లిపల్లి, చర్ల మండలం తేగడ వద్ద పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో



తెలిపారు. అంతర్‌రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు చేసి కోళ్ళు, గుడ్ల వాహనాలు వస్తుంటే వెంటనే తిరిగి వెనక్కి పంపిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫామ్ లను నిరంతరం పర్యవేక్షించడానికి ఆర్ ఆర్ టి ( రాపిడ్ రెస్పాన్స్ టీం )బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ బృందాలలో ఒక డాక్టర్, పారవేట్ మరియు హెల్పర్ వీరు ప్రతి గ్రామంలోని పౌల్ట్రీ ఫామ్ లను నిరంతరం పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫామ్ నిర్వాహకులకు వైరస్ రాకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై తగు సూచనలు ఇప్పటికే చేసి ఉన్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కోళ్లకు ఏదైనా సమస్య ఉంటే పశుసంవర్ధక శాఖ అధికారులు లేదా డాక్టర్ కు వెంటనే తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

<u>చంద్రుగొండ/అన్నప్పరెడ్డిపల్లి ప్రభాతవార్త</u>

మండలంలోని ఈ నెల 26న అనగా బుధవారం అత్యంత వైభవంగా జరగబోవు మహా శివరాత్రి మహోత్సవం సందర్భంగా గురువారం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం ఈవో ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరైనారు ఈనెల 26న జరుగు మహాశివరాత్రి మహోత్సవానికి చుట్టూ ప్రక్కల గ్రామాలు. మండలాలు. జిల్లాల. నుండి భక్తులు పెద్ద ఎత్తున వేల సంఖ్యలో తరలివస్తున్న క్రమంలో వారికి అన్ని ఏర్పాట్లు చేసే విధంగా అధికారులు చర్చించుకున్నారు అందుకు లా



అండ్ ఆర్డర్ కు సంబంధించి జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి మరియు కొత్తగూడెం బస్ డిపో మేనేజర్ సత్తుపల్లి బస్ డిపో అధికారులు మరియు ఫైర్ స్టేషన్ అధికారి తో పాటు మరికొందరు ఈ కార్యక్రమానికి హాజరై తమ యొక్క సర్వీసులు అదేవిధంగా బస్సుల సర్వీస్ ను ప్రజలకు ఇబ్బంది కలగకుండా చంద్రుగొండ నుండి అనపరెడ్డిపల్లి అదేవిధంగా అన్నప్పరెడ్డిపల్లి నుండి నీలాద్రి వరకు కావలసిన బస్సులను తిప్పడం జరుగుతుందన్నారు మహిళలు ఉచిత బస్సు సౌకర్యం ఉపయోగించుకోవాల్సిందిగా సూచించారు అదేవిధంగా సిఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ ఆలయానికి వచ్చే వాహనదారులు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలన్నారు ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పు అన్నారు వాహనదారులందరూ తమ సిబ్బందికి సహకరించి వారు చూపిన ప్రదేశాలలోని వాహనాలు పార్కింగ్ చేస్తూ సిబ్బందికి సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలోని ఈవో పాకాల వెంకటరమణ మరియు స్థానిక ఎస్సై ఎంపీడీవో తో పాటు మరికొన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఆలయాల ప్రతిష్టకు పోటెత్తిన భక్తులు

<u>చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి ప్రభాతవార్త</u>

మండలంలోని గురువారం మూడు నూతన ఆలయాల ప్రతిష్టకు భక్తులు పోటెత్తినారు అన్నపురెడ్డిపల్లి లో ఆలయాల ప్రతిష్టకు భక్తులు ఉదయాన్నే భక్తి శ్రద్దలతో తల స్నానాలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించినారు ఒకేరోజు మూడు ఆలయాలు ప్రతిష్ట మహోత్సవము కావడంతో గ్రామంలోని భక్తుల తో కోలాహాలంగా మారింది గ్రామంలో ఎక్కడ చూసిన భక్తులు బోనాల ఎత్తుకొని అమ్మవారికి సమర్పించేందుకు మేళతాళాలతో ఆలయానికి వెళ్తున్నారు తమ గ్రామంలో జరిగే ఆలయలు ప్రతిష్టకు బంధు మిత్రులు ఆలయాలకు చేరుకోవడంతో అన్నప్పరెడ్డిపల్లి గ్రామం లో పండగ వాతావరణం



నెలకొంది అదేవిధంగా అక్కడ కొచ్చిన వారందరికీ మహా అన్నదానం వడ్డించినారు ఈ ఆలయాల ప్రతిష్ట కార్యక్రమానికి వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ హాజరు కాగా ఆలయాలా. వ్యవస్థాపకులుశ్రీ మారగాని శ్రీనివాస





రావు స్వామి వారి కి ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం నాయక్‌కు పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించినారు




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పోలింగ్ స్టేషన్ లపై అభ్యంతరాలు ఉంటే తెలపండి



<u>చంద్రుగొండ/అన్నప్ప రెడ్డిపల్లి ప్రభాతవార్త/</u>

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్ లపై అభ్యంతరాలు ఉంటే తెలపాలి అని అన్ని పార్టీల నాయకుల తో సమీక్ష సమావేశం నిర్వహించినారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మొత్తం 31 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు దాదాపు రెండు మూడు పోలింగ్ స్టేషన్ల మార్పు తప్ప అన్ని పాత పోలింగ్ స్టేషన్ లలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు అవి కూడా సరిగా వసతులు లేనందున మార్చటం జరిగిందన్నారు కావున గురువారం సాయంత్రం వరకు ఏ పార్టీ నాయకులు కైనా సరే పోలింగ్ స్టేషన్ల పై అభ్యంతరాలు తెలుపవలసిందిగా కోరినారు . పలు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మధ్యాహ్నానికే మూతబడ్డ పల్లె దవాఖాన పట్టించుకోని అధికారులు




<u>చంద్రుగొండ/అన్నప్పరెడ్డిపల్లి ప్రభాతవార్త</u>



మండల కేంద్రంలోని ప్రజల ఆరోగ్య దృశ్య అందరికీ అందుబాటులో ఉండేలా పల్లె దవాఖాన కు వచ్చే రోగులకు చికిత్స అందించేందుకు సంబంధిత అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేస్తే అక్కడ సిబ్బంది అందుకు భిన్నంగా దవఖానాను మధ్యాహ్నానికే తాళం వేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తూ దర్శనమిస్తున్నారు గురువారం మండల కేంద్రంలోని మూడు నూతన ఆలయ యాలు ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరుగుతున్న క్రమంలో పలు గ్రామాలు మండలాలు జిల్లాల నుండి మండల కేంద్రానికి వేలాదిమంది భక్తులు తరలి వస్తున్న క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంటే నో లే ఖ ఎండ తీవ్రత కు అస్తస్థకు గురైన దగ్గర్లో ఉన్న దవాఖాన మూతపడటంతో జరగరాని ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని మండల వాసులు మండిపడుతున్నారు ప్రభాతవార్త అటుగా వెళ్లగా మధ్యాహ్నానికే దవాఖానానికి తాళం వేసి దర్శనం ఇవ్వడంతో అక్కడే ఉన్న కొందరిని అడగగా ఈ దవాఖాన ఎప్పుడు తెరుస్తారో ఎప్పుడు బంద్ చేస్తారు తెలియదంటూ చెప్పుకొస్తున్నారు గ్రామంలో నూతన ఆలయాలు ప్రతిష్ట సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు జరుగుతుండగా అందులో విందు ఆరగించడాని క లేక మరి ఎక్కడికైనా పాల్గొనేందుకు దవాఖానాకు తాళం వేసి వెళ్లినట్లు తెలియదు గాని విశ్వసనీయ సమాచారం మేరకు విందు భోజనానికి వెళ్లినట్లే. సమాచారం? ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు ఇదే విషయంపై మండల వైద్య అధికారి వివరణ కోరగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఉదయం నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు దవాఖాన తెరిచే ఉండాలని అన్నారు అక్కడ సిబ్బంది ఉదయం ఉన్నట్లే మా దృష్టికి వచ్చిందన్నారు కానీ మధ్యాహ్నం తాళం వేసి వెళ్లడం మా దృష్టికి రాలేదన్నారు

# 19 మంది మావోయిస్టులు లొంగుబాటు

కొత్తగూడెం క్రైం, - (ప్రభాతవార్త): నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన 19 మంది సభ్యులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు విలేఖరులకు వివరాలను వెల్లడించారు. జిల్లా పోలీసులు, 81 బెటాలియన్, 141 బెటాలియన్, సీఆర్‌పీఎఫ్ అధికారులు, ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి, ఆపరేషన్ చేయూత కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకొని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని 19 మంది మావోయిస్టులు ఎస్పీ ఎదుట లొంగిపోవడం జరిగిందన్నారు. లొంగిపోయిన వారిలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కాంకేర్ జిల్లాకు చెందిన సరోటి మనీష్ అలియాస్ లోకేష్ ఆకాష్, బీజాపూర్ జిల్లాకు చెందిన మడివి నంద, మడివి, మడివి హడము, సుక్మాజిల్లాకు చెందిన మడకం దేవ, కలుమ, బీజాపూర్ జిల్లాకు చెందిన పోడియం సమ్మయ్య, పోడియం నగేష్, పోడియం అడుమ, మడకం ఉంగా, ఉంట మాస, ఈర్గం సుభ్బయ్య, మడివి ఇడుమయ్య, సల్వం వెంకట్, శింకర్, మడివి కోస, ఇద్దో సూల, సోడి ఇడుమ ఉన్నారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ... జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జనవరి నెలలో చర్లలో అజ్ఞాత, లొంగిపోయిన మావోయిస్టుల కుటుంబ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాలు తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ది పొందాలని, కుటుంబ సభ్యులతో కలిసి జీవనం గడపాలని పోలీస్ అధికారులు తెలియజేయడం జరిగినది. ఆ కార్యక్రమంలో (22) మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది.గత కొంతకాలంగా నిషేదిత సీపీఐమావోయిస్ట్ పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్దాంతాలతో పాటుగా, బలవంతపు వసూల్లో లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృద్దిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలను దయభ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాలను గ్రహించి పైన తెలిపిన మావోయిస్ట్ సభ్యులు పార్టీని వీడి ఈ రోజు పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని అన్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని లేక స్వయంగా గానీ, తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు సరిహద్దుల్లో చెక్ పోస్ట్‌లు

కొత్తగూడెం క్రైం, - (ప్రభాతవార్త): అక్రమంగా ఇసుక తరలించే వ్యక్తులపై జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే అశ్వారావుపేట, ఏడూళ్ల బయ్యారం,భద్రాచలం,నాగారం వద్ద ప్రత్యేకంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు.పోలీసు,రెవెన్యూ,మైనింగ్ మరియు రవాణా శాఖ సిబ్బందితో నిత్యం తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టారు. జిల్లా సరిహద్దుల్లో నిత్యం వాహన తనిఖీలు చేపడుతూ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖల అధికారులు అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకొనున్నారు.

- కోళ్ల రవాణాపై కూడా ప్రత్యేక నిఘా...

గత కొన్ని రోజుల నుండి బ్రాయిలర్ కోళ్లకు సోకుతున్న బర్డ్ ఫ్లూ వ్యాప్తిని అరికట్టేందుకు పశుసంవర్దక శాఖ మరియు పోలీస్ శాఖ వారు సమన్వయంతో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిత్యం వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుండి కోళ్ల రవాణాను ఆపేందుకు రాష్ట్ర సరిహద్దులైన భద్రాచలం మరియు అశ్వారావుపేట లలో రెండు శాఖల సిబ్బందితో నిరంతరం తనిఖీలు చేపట్టే విధంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు.ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని బర్డ్ ఫ్లూ వ్యాప్తిని అరికట్టేందుకు ఈ విధమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలియజేశారు.





## పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన

పాల్వంచ టౌన్, (ప్రభాతవార్త): తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా స్థానికంగా ఉన్న పెద్దమ్మతల్లి ఆలయాన్ని , శివాలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. అదేవిధంగా స్థానిక ఫంక్షన్ హాల్లో



జరిగిన బత్తుల అంజి సోదరుని కుమారుని వివాహానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన నవీన్ దంపతులను కేశవాపురంలోని వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ గాంధీ భవన్ లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తూ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన టీం ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, జారే ఆదినారాయణ తదితరులు ఉన్నారు.

## కార్తీక్ ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిన నాయకులు

పాల్వంచ టౌన్, - (ప్రభాతవార్త): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిచిన చీకటి కార్తీక్ రేపు హైదరాబాద్ గాంధీభవన్ లో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా పాల్వంచ కేశవాపురం పెద్దమ్మతల్లి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులు అందుకుని దాదాపు 150 కార్లతో భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్ళారు. ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ర్యాలీతో బయలుదేరిన చీకటి కార్తీక్ బృందానికి మంత్రి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## రూ.30 వేలు ఇచ్చి పూడ్చిపెట్టండి - క్రిస్టియన్ శ్మశాన వాటికలో వింత సంఘటన



పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త): మా స్మశాన వాటికలో మృతదేహాన్ని ఖననం చేయాలంటే అక్షరాలా రూ.30 వేలు ఇవ్వక తప్పదంటూ క్రైస్తవులు అడ్డుపడిన సంఘటన పాల్వంచలో గురువారం చోటు చేసుకుంది. పాల్వంచ శ్రీనగర్ కాలనీ వాసి గార్లపాటి కుమార్ (క్రిస్టియన్ )అనే వ్యక్తి చనిపోతే వారి సాంప్రదాయం ప్రకారం ధమ్మపేట సెంటర్ దౌన్‌లో గుట్ట మూల వద్ద వున్న క్రిస్టియన్ స్మశాన వాటిక లో దహన సంస్కారాల కోసం వెళ్లగా స్మశాన వాటిక కమిటీ వారు 30000 రూపాయల ఇస్తేనే ఇక్కడ చెయ్యనిస్తాం అని అన్నారు. దీంతో కుటుంబ సభ్యులు చేసేదేమీ లేక మరొక చోట దహన సంస్కారం నిర్వహించారు. స్మశాన వాటికలో పెద్ద ఎత్తున డబ్బులు డిమ్యాండ్ చేస్తున్న వారిపై స్థానిక మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ విచారణ జరిపి తగుచర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నామని కుటుంబ సభ్యులు వెల్లడించారు.

## మంత్రి పొంగులేటికి ఘన స్వాగతం

పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 13 - (ప్రభాతవార్త):



పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్‌కు హాజరైన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు స్వాగతం పలికారు. ములకలపల్లి మండల మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి సోదరులు బత్తుల దుర్గారావు కుమార్తె వివాహం స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హాల్1 లో జరిగిన సందర్భంగా పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్వాలతో పాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, మహిపతి రామలింగం, దారా చిరంజీవి, వాసుమల్ల సుందర్‌రావు, సందు ప్రభాకర్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## పదిలో మంచి ఫలితాలు సాధిస్తే ప్రోత్సాహాలు - ఎంఈవో ప్రభుదయాళ్


*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*



విద్యారంగంలో పదవ తరగతి ఫలితాలకు ప్రత్యేకత ఉంటుందని అందుకే నేటి నుంచే ప్రణాళికా బద్ధంగా చదువుతూ చక్కని ఫలితాలు సాధించేలా నిజాయితీగా శ్రమించాలని కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్, విద్యార్థులను కోరారు. ఏ స్థాయి ఉద్యోగ ఎంపికలోనైనా మొదట పరిశీలించేది పదో తరగతి మెమోనేనని అందుకే చదువుపై దృష్టి సారించాలన్నారు. ఈసారి గ్రేడ్ల విధానం కాదని మార్కులే జాబితాలో వెల్లడవుతాయన్నారు. రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అత్యుత్తమ ఫలితాలు అనగా 95 శాతం పైగా మార్కులు సాధించే విద్యార్థులకు ప్రోత్సాహంగా పదివేలు, నూతన వస్త్రాలను బహూకరిస్తానని ఆయన ప్రకటించారు. కేవలం చదువే తలరాతను మారుస్తూ సమాజంలో గుర్తింపునిస్తుందని అందుకే చక్కగా చదువుకుంటూ ప్రయోజకులుగా మారాలని విద్యార్థులకు సూచించారు.

## అధిక ప్రమాదకర గర్భధారణ నిర్వహణ, నియమాలపై ఏఎన్ఎంలకు శిక్షణ

*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*




అధిక ప్రమాదకర గర్భధారణ నిర్వహణ, నియమాలు అనే అంశంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ఆదేశాల మేరకు ఐడీవోసీ సమావేశ మందిరంలో 460 మంది ఏఎన్ఎంలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. స్టేట్ ట్రైనర్ డాక్టర్ అఖిలా, పీ.ఓ.ఎం.హెచ్.ఎన్ డాక్టర్ ఆర్పి చైతన్య శిక్షణనిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... అధిక ప్రమాద గర్భధారణ కలిగిన ముందే గుర్తించేందుకు పలు రకాల పరీక్షలు నిర్వహించాలని , గర్భిణీలకు ముందుగా ఎం.సి.హెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలని, గర్భిణీలకు ముందుగా గతంలో గర్భస్థ సమయంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవాలని, గర్భిణికి కొవిడ్ సోకిందా లేదా, రక్త హీనత, అధిక రక్తపోటు, మధుమొహం, మూర్ఛరోగం, గత సీజేరియన్ చరిత్ర, గర్భధారణ సమయంలో ఊపిరి అడకపోవడం, క్షయవ్యాధి , జ్వరం, పిండం ఎదుగుదల, తదితర అంశాలపై క్షుణ్ణంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అధిక ప్రమాదకర గర్భిణీ స్త్రీలను గుర్తించిన వెంటనే సకాలంలో పై స్థాయి ఆరోగ్య కేంద్రాన్ని పంపించి వైద్యం అందించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమాలను తప్పకుండా పాటించి మాతృ మరణాలను తగ్గించాలని సూచించారు.

## జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో మార్చి 8వ తారీకున (శనివారం) జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను స ద్వి ని యో గం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ పన్డ్ కేసులు, భూతగాదాలుకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు , కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చిట్ ఫండ్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ప్రారంభం



*బోనకల్. ప్రభాతవార్త:*

ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో అంతరాష్ట చెక్పోస్ట్ ను మండల తాసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బర్డ్ ఫ్లు అనే వ్యాధి పట్ల ప్రజలు అక్రమతంగా ఉండేందుకు ఆంధ్ర ప్రాంతం నుంచి కోళ్లను రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు ఈ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రాత్రిపూట అక్రమ ఇసుక రవాణా తొలకాలు జరుగుతున్నాయని తెలిసి చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసి చర్యలు తీసుకునే విధంగా రాత్రి పగలు అధికారులను విధులలో ఉండేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్పోస్ట్ వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిర్ధవర్ గుగులోతు లక్ష్మణ్, పశు వైద్యాధికారి అన్వేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



*ముదిగొండ ప్రభాతవార్త 13.*

ముదిగొండ మండలం లోని గోకినపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న రియాజ్ అనే యువకుడు తన తండ్రి హుస్సేన సాహెబ్ ఎనిమిదో వర్ధంతి సందర్భంగా తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని తన నాన్న జ్ఞాపకార్థం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ పాష, షేక్ హుస్సేన్ సాహెబ్, అన్వర్, నాగుల్, నాసిర్ ,సాయి గణేష్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు: ఎస్ఐ వెంకటేష్

*ఎర్రుపాలెం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*




సామాజిక మాధ్యమాల ద్వారి విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ పి.వెంకటేష్ హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఏదైనా పోస్టులు, వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాట్సాఫ్, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగ్రాం వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించేవిధంగా, ఏదైనా వర్గాన్ని కించపరిచేలా తెలియన సమాచారాన్ని పోస్టు చేయటం, షేర్ చేయడం నేరంగా పరిగణించబడుతుందన్నారు. ఒక గ్రూపులో ఇలాంటి పోస్టులు షేర్ అయితే ఆ గ్రూప్ అడ్మిన్‌ను కూడా బాధ్యుడిగా పరిగణించబడతారన్నారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనుచిత పోస్టులను ఫార్వర్డ్ చేసిన వారిపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మొక్కజొన్న పొలాలను పరిశీలించిన ఆత్మ కమిటీ చైర్మన్



*బోనకల్. ప్రభాతవార్త:*

మండల పరిధిలోని ఆళ్లపాడు.నారాయణపురం మేజర్ కాలువ పంట పొలాలను ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఎకరంకు నీరు అందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అందనీ రైతులు ఎవరైనా ఉంటే ఆధర్యపడవద్దని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని చేశారు. నీరు అంతని పక్షంలో అధికారులతో మాట్లాడి చివరి ఆయకట్టు భూములకు నీరు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు ఆత్మ కమిటీ డైరెక్టర్ పాపారావు. రైతులు షేక్ దస్తగిరి మరిది లింగయ్య రాయల సురేందర్ . ఈఓ రజిత పాల్గొన్నారు.....

## పోలింగ్ జాబితాపై రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం




*బోనకల్, ప్రభాతవార్త :*

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో 2వ సాధారణ ఎంపీటీసీ, జడ్పిటిసి 2025 ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల మండల స్థాయి ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఇట్టి జాబితాను వారు పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే సాయంత్రం 5.00 గంటలలోపు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు తెలియజేయాలని ఎంపీడీవో రురావత్ రమాదేవి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, గుంపుల జయరాజు, బిఆర్ఎస్ నాయకులు పారా ప్రసాద్, యంగల కనకయ్య, బిజెపి నాయకులు జంపాల రవి, తాళ్లూరి సురేష్, కాలసాని పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## వరమ్మకు నివాళి

*బోనకల్. ప్రభాతవార్త :*



మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, యార్లగడ్డ శ్రీనివాసరావు మాతృమూర్తి వరమ్మ ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందారు. ఆమె సంస్మరణ సభను బోనకల్ గ్రామంలోని వారి స్వగృహంలో గురువారం నిర్వహించారు. ముందుగా వరమ్మ చిత్రపటానికిబీపీ నాయక్. తోట రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరితోపాటు సిపిఐ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు. సిపిఐ నాయకులు ఆ కేన పవన్. గుంపుల జయరాజు. బిఆర్ఎఫ్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంగళ కనకయ్య. బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# వనం నుంచి జనంలోకి

**గద్దెలపై కొలువు తీరిన వన దేవతలు**

**వన దేవతలను దర్శించుకున్న భక్తులు**

**డోలు వాయిద్యాలతో మార్మోగిన చిరుమళ్ళ**

కరకగూడెం,ప్రభాత వార్త:

మండలంలోని చిరమళ్ళ గ్రామం లో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవం అత్యంత వైశభవంగా జరిగింది. మంగళవారం నుంచి ప్రారంభం అయిన జాతర మహోత్సవం బుధవారం ఒక్కపొద్దు, సారలమ్మ, పగిడిద్దె రాజులు గద్దెలపై కొలువు తీరగా, గురువారం వన దేవత గుట్ట నుంచి పూజారులు భక్తి శ్రద్ధలతో తీసుకొస్తున్న క్రమంలో పడిగిద్దె రాజు





మార్గం మధ్యలో వన దేవతలకు ఎదురుకోలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బిందెలతో వనదేవతలకు నీరు ఆర పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడ నుంచి జన సంద్రంలో వనదేవతలను ఆదివాసీ సాంప్రదాయాలు, డోలు వాయిద్యాలు, నృత్యాలు, శివ శక్తుల నడుమ తీసుకొస్తున్న క్రమంలో ఆలయ ద్వారం వద్ద పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, మహిళలు నీరు ఆర ఫోసి మొక్కులు చెల్లించుకున్నారు. అక్కడ నుంచి వనదేవతలు ఆలయం వద్దకు రాగనే పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం చుట్టు మూడు సార్లు ప్రదర్శనలు చేసి వనదేవతలను, సమక్క తల్లిని గద్దెలపై కొలువు తీర్చారు. వన దేవతలను భక్తులు ప్రత్యేక మొక్కులు చెల్లించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. రాత్రి 1:30 గంటలకు పడిగిద్దె రాజుకు సమ్మక్కతో కన్నుల పండువగా పూజారులు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కల్యాణ మహోత్సవంను చూసి మొక్కులు చెల్లించుకున్నారు. నేడు శంబు పండుగా నిర్వహించనున్నారు. వన దేవతల ప్రవేశంతో చిరుమళ్ళ డోలు వాయిద్యాలతో మార్మోగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు మణుగూరు, ఏడూళ్ళ బయ్యారం, మణు గూరు సీఐలు వెంకటేశ్వర్లు, సతీష్, కరకగూడెం, ఏడూళ్ళ బయ్యారంగా ఎస్ఐలు రాజేందర్, రాజ్ కుమార్, ట్రైని ఎస్ఐ మనిషా ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఎంపీడీవో కుమార్, తహసీల్దార్ నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో ,తాగునీటి సమస్యలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా తులసి మొక్కలు నాటాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ భద్రాచలం అనుబంధ ఆలయం అయిన పర్ణశాల ఆలయమును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ప్రాంగణం మొత్తం ఔషధ మొక్కలు అయిన తులసి మొక్కలను విరివిగా నాటాలని, అందుకోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశమును పరిశీలించారు. స్థానిక పంచాయతీ అధికారుల సహకారంతో తులసి మొక్కలను వేయాలని, పర్ణశాల ఆలయం ప్రక్కన గల దారి మొత్తం షాపులతో క్రిక్కిరిసినందున ఏ విధమైన అవాంఛనీయ ఘటనలు జరగకుండా, పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏ విధమైన చర్యలు తీసుకోవాలో తగు విధమైన ప్రణాళికను తయారు చేయవలసినదిగా, ఆలయ రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా షాపులను వేరొక చోటకు మార్చు విధంగా సరైన ప్రణాళికలు సిద్ధం చేయవలసినదిగా పంచాయతీ మరియు దేవస్థానం అధికారులకు ఆదేశించారు. ఆలయం ఎదుట విప్ప పువ్వులు అమ్ముకునే వారి వద్ద ఆగి వారి నుండి వివరాలు తెలుసుకొని కొంత విప్ప పువ్వు కొనుగోలు చేసారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటుగా భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి , దేవస్థాన ఈ ఈ , పంచాయతీ సెక్రెటరీ పర్ణశాల ఆలయ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు



# వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పాయం

**- సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఐటీడీఏ పీవో రాహుల్**

**- త్వరలో ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయిస్తాం మంత్రి సీతక్క**

**- జాతరలో మంత్రి నృత్యాలు**

కరకగూడెం,ప్రభాత వార్త:

మండలంలోని చిరుమళ్ళ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా గురువారం పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య వన దేవతలను దర్శించుకు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మంత్రి సీతక్క, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య, ఐటీడీఏ పీవో రాహుల్, ఏపీవో జనరల్ ఆఫీసర్ డేవిడ్ రాజ్ కు ప్రత్యేక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో వన దేవతలకు పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక వన దేవతలను దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న మంత్రి సీతక్క వన దేవతలకు నీరు అర పోసి వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రి సితక్క మాట్లాడుతూ, గత వందల సంవత్సరలుగా చందా వంశీయులు ఆరాధ్యదైవంగా కొలుస్తున్న సమ్మక్క, సారలమ్మ, వన దేవతలను దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర మాదిరిగానే ఇక్కడ కూడా రెండెళ్ళకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాత రకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కూటాయించి ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు జరుగుతున్న జాతర మహోత్సవం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించడం జరగుతుందని ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, చందా సంతోష్, పోలెబోయిన శ్రీవాణి తిరుపతయ్య తోలెం నాగేశ్వరావు,ఎర్ర సురేష్ ఆలయ కమిటీ సభ్యులు చందా భిక్షపతి, తిరుపతయ్య, పాయం నరసింహారావు, కొమరం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక లారీల దూకుడుకు ప్రజల ప్రాణాలు గాలిలోకి

**-అడ్డు అదుపులేని స్పీడ్‌తో వెళ్తున్న ఇసుక లారీలు**

**-దుమ్ముగూడెం మండలం బైరాగులపాడు సమీపంలో ఇసుక లారీ ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు మృతి**

**-మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలంటూ సుమారు 3 గంటల పాటు రాస్తారోకో**

**-భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై భారీగా నిలిచిపోయిన వాహనాలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అడ్డు అదుపు లేని స్పీడ్‌తో ఇసుక లారీలు వెళ్తూ నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ అనేకమంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. కానీ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకుండా ఇసుక లారీల స్పీడ్‌ను అదుపులోకి పెట్టకుండా చూస్తున్న తీరు పలు విమర్శలకు దారి తీస్తుంది. దుమ్ముగూడెం మండలంలోని బైరాగులపాడు గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇసుక లోడ్‌కు వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. అందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి ... దుమ్ముగూడెం మండలం సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భూక్యా హరిబాబు (40), భూక్యా సోమ్లా (38) అనే ఇద్దరు వరుసకు అన్నదమ్ములు




ద్విచక్రవాహనంపై స్వగ్రామం నుంచి భద్రాచలం వైపుకు వెళ్తుండగా భద్రాచలం నుంచి చర్ల వైపు ఇసుక లోడ్‌తో వెళ్తున్న లారీ బైరాగులపాడు గ్రామ సమీపంలో పల్సర్ బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో పల్సర్‌పై వెళ్తున్న వారిద్దరూ చెల్లా చెదురుగా కింద పడి తలకు, శరీర భాగాలపై తీవ్ర గాయాలై ఆ యువకులిద్దరూ అక్కడిక్కడే మృతి చెందారు. ఢీ కొట్టిన అనంతరం లారీ డ్రైవర్ లారీను ఆపకుండా వెళ్ళిపోతుండగా ... కొందరు యువకులు లారీని వెంబడించారు. సుమారు కిలో మీటర్ దూరం వెళ్ళిన తరువాత లారీ డ్రైవర్ పరారవ్వడానికి ప్రయత్నించగా యువకులు అతనిని అదుపులోకి తీసుకుని దుమ్ముగూడెం పోలీసులకు అప్పగించారు. ఇదిలా ఉండగా ... బుధవారం చర్ల మండలం గోగుబాక సమీపంలో ఇసుక లారీ ఢీ కొట్టడంతో దుమ్ముగూడెం మండలం జడ్‌వీరభద్రాపురం గ్రామానికి చెందిన ఒక యువకుడు దుర్మారణం చెందాడు. అడ్డు అదుపు లేకుండా ఇసుక లారీలు వెళ్తున్న తీరు పట్ల ఇసుక లారీ ఢీ కొని అనేకమంది ప్రాణాలు గాలిలో కలిసిపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ధర్నా :** గురువారం బైరాగులపాడు గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు న్యాయం చేయాలంటూ సుజ్ఞానపురం గ్రామస్తులు, అలాగే చర్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జడ్.వీరభద్రాపురం గ్రామానికి చెందిన చిట్టిబాబు కుటుంబసభ్యులు భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి రామచంద్రాపురం క్రాస్‌రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రమాదాలకు కారకులైన లారీ డ్రైవర్‌లను శిక్షించాలంటూ ధర్నా చేశారు. దీంతో దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్‌బాబు, తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్‌లు వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. బాధితులపై కఠిన చర్యలు తీసుకుంటామని మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆందోళనకారులకు నచ్చజెప్పారు. ఈ ధర్నా కార్యక్రమం సుమారు 3 గంటల పాటు జరగడంతో ప్రధాన రహదారిపై ఎక్కడ వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. సుమారు రెండు, మూడు కిలోమీటర్ల మేర రాకపోకలు స్థంభించాయి. అధికారుల విజ్ఞప్తి మేరకు వారు ఇచ్చిన హామీ మేరకు ఆందోళన కారులు ధర్నాను విరమించారు.

ఇదిలా ఉండగా బైరాగులపాడు గ్రామసమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటనపై మృతుని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ పోర్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి కుటుంబసభ్యులకు అప్పగించేందుకు స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చొరవ తీసుకున్నారు.



# నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### మున్నేరు నదీ పరివాహక ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించిన కలెక్టర్



**ఖమ్మం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి మున్నేరు నదీ పరివాహక ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మంచికంటి నగర్, బొక్కలగడ్డ మున్నేరు నదీ ప్రాంతంలో కాలినడకన నడిచి ఆ ప్రాంత నివాసితులతో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, ఉపాధి పనులు, తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లాను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. నీటీ ప్రవాహానికి అంతరాయం లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. డ్రైయిన్లకు ఉన్న మరమ్మత్తులు పూర్తి చేయాలని, సిసి ఏర్పాటు చేయాలని, ప్రతి ఇంటికి చెత్త సేకరణ బండి వచ్చేలా చూడాలని, 3 బ్రిడ్జిల వద్ద చెత్త అధికంగా ఉందని, వీటిని ఎప్పటి కప్పుడు శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మున్నేరు నదీ పరివాహక ప్రాంతం మహిళలతో మాట్లాడుతూ, మహిళా సంఘాలు చర్చించుకొని టైలరింగ్, వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, వాటి గ్రౌండింగ్ కు రుణాలు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగా చూస్తున్నారా, వైద్యం అందుతుందా వివరాలు తెలుసుకున్నారు. అక్కడున్న మహిళా తన అమ్మాయికి కంటి చూపు సమస్య ఉన్నదని తెలుపగా, సదరం క్యాంపులో చూపుకు సంబంధించి పరీక్షలు చేసి సర్టిఫికెట్ మంజూరు చేస్తామని అన్నారు. గతంలో వరద బీభత్సం వచ్చిందని, భవిష్యత్తులో వరద కష్టాలు పునరావృతం కావద్దంటే మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మించాలని, దీనికోసం ఎవరి ఇళ్లయినా తీయాల్సి వచ్చినా నూతన ఇండ్లు అందించిన తర్వాత తొలగిస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మున్నేరు నదీ వద్ద శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానం దగ్గర ఉన్న సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద వద్ద కొబ్బరికాయ కొట్టారు. అక్కడ ఉన్న శివ సత్తులతో మాట్లాడుతూ, మున్నేరు వాగుకు ఇరువైపులా రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేస్తున్నామని, రిటైనింగ్ వాల్ నిర్మాణం అయిన తర్వాత గద్దెల వద్ద అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, సౌకర్యాల కొరకు చర్యలు చేపడతామని తెలిపారు. ఇండ్లు లేని పేదలకు దశల వారిగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, జవాను, మునిసిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



# బ్యాలెట్ పేపర్ ముద్రణకు ఫిబ్రవరి 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త**

ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిమిత్తం బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల ప్రింటింగ్ ప్రెస్ వారు ఫిబ్రవరి 17 లోపు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలు 2025 నిమిత్తం బ్యాలెట్ పేపర్ ముద్రణ చేయుటకు ఆసక్తి కలిగిన ప్రింటింగ్ ప్రెస్ షాప్ వివరాలు, రోజు వారి ముద్రణ సామర్థ్య వివరాలతో ఫిబ్రవరి 17 మధ్యాహ్నం 2.00 గంటల లోపు ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ప్రజాపరిషత్, ఖమ్మం నందు సీల్డ్ కొటేషన్ లు సమర్పించి, ఫిబ్రవరి 19న సాయంత్రం 4.00 గంటలకు జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా ముద్రణ ధరలు ఫైనల్ చేసే సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**



ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. జిల్లాలో గురువారం జరిగిన ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ తీరును జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఖమ్మం వైరా పరీక్ష సెంటర్లను ఆయన పరిశీలించి పరీక్షల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్టమైన నిర్వహణ చేపట్టాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. మార్చి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు.

# నిజమైన ప్రేమకు చిహ్నం

## ఈ మతాంతర వివాహ దంపతులు







**భద్రాచలం ప్రభాతవార్త**

రెండు అక్షరాల ప్రేమ రెండు హృదయాల చప్పుడు. బలమైన బంధం. అపురూపమైన జ్ఞాపకం. మధురానుభూతి. అవధులు లేని ఆనందం. హద్దులు లేని అందమైన జీవితం. నేడు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా... భద్రాచలంలో షేక్ అజీమ్ (ముస్లిం), చుంచు విజయలక్ష్మి (హిందు) దంపతుల ప్రేమ జీవన గమనాన్ని... తెలుసుకుందాం బూర్గంపహాడ్ మండలం శ్రీధర గ్రామం షేక్ అజీమ్ స్వస్థలం. చుంచు విజయలక్ష్మిది భద్రాచలం పట్టణం శాంతినగర్ కాలనీ. ఈ హిందూ, ముస్లింల మధ్య ప్రేమ చిగురించి అది వివాహానికి దారితీసింది. 1998 ఆగస్టు 28న వీరిద్దరి మతాంతర వివాహం జరిగింది. భద్రాచలం ఐటిసి పేపర్ బోర్డులో 1991 లో ఉద్యోగిగా జాయిన్ అయిన షేక్ అజీమ్, డిగ్రీ పూర్తి చేసిన విజయలక్ష్మిని వివాహమాడాడు. ఈ దంపతులకు అంజుం, హర్షద్‌లు జన్మించగా వీరిని ఉన్నతంగా చదివించారు. ప్రస్తుతం అంజుం యూకే లో ఎం.ఎస్ చేస్తోంది. హర్షద్ ఐఐటి పూర్తి చేసి కలకత్తాలో ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. వీరి ఆదర్శ దాంపత్యం ప్రస్తుత ప్రేమికులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.




## వృక్ష కళ్యాణమహోత్సవం

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ ప్రత్యేకపూజలు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీలో శ్రీలక్ష్మీనారాయణ స్వామి వృక్ష కళ్యాణమహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించారు. మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ కళ్యాణమహోత్సవంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. తొలుత రావిచెట్టు (శ్రీలక్ష్మీనారాయణస్వామి), వేపచెట్టు (శ్రీలక్ష్మీదేవి) కళ్యాణమహోత్సవాన్ని కన్నులపండుగగా జరిపారు. అనంతరం సహపంక్తిభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, ఆర్ఎస్ గౌడ, సందీప్, రామకృష్ణ, మల్లయ్య, వెంకటేశ్వర్లు, వి.కృష్ణంరాజు, ఆవుల నాగరాజు, శ్యాంవర్మ, నాగెల్లి వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, నాసర్‌పాషా, వి.ప్రభాకర్‌రావు, శ్రీనివాస్, శివ, నర్సింహారావు, చలపతి, ముత్యం అజిత్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ విభాగం విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



సంక్షేమ విభాగం విధులు ఎంతో సమర్థవంతంగా నిర్వహించాలని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన గురువారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్‌హాలు నందు పర్సనల్ డిపార్టుమెంట్, వెల్ఫేర్, మినిస్టీరియల్‌స్టాఫ్, పీవోఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పదవివిరమణ పొందిన ఉద్యోగులకు గ్రాట్యూటీ త్వరితగతిన సెటిల్‌మెంట్ చేయాలన్నారు. ప్రతినెలా 5వ తేదీలోపు గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. సీనియర్ పీవోలు సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, ఓంకార్ బాపు, టి.నరేష్, సాయిశ్వేత, చంద్రకిరణ్, అరుణ్‌తేజ్, వంశీకృష్ణ, లక్ష్మణరావు, మధు, రామచందర్, నర్సింహారావు, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హెల్త్‌క్యాంప్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి సేవాసమితి, వైద్యవిభాగం సంయుక్త ఆధ్వర్యంలో గురువారం మండలంలోని బెస్తగూడెం గ్రామంలో హెల్త్‌క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంప్‌లో డాక్టర్ శేషగిరిరావు గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది విద్యారాణి, రాము, శ్రావణ్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో జీఎంఆర్‌పీ విద్యార్థి ప్రతిభ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



ఇటీవల హైదరాబాద్ రామాంతపూర్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన స్టేట్‌లెవెల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో మణుగూరు జీఎంఆర్‌పీ కాలేజీ విద్యార్థి ఆర్.శ్రీశాంత్ అత్యంత ప్రతిభను కనబరిచి ట్రిపుల్‌జంప్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమబహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.నాగముసినాయక్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రథమబహుమతి సాధించిన శ్రీశాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ ఎం.వినోద్‌కుమార్, ఇన్‌చార్జి పీడీ డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతలకు ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామంలో ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవాలు శ్రీసమ్మక్క-సారలమ్మల జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గురువారం కుటుంబ సమేతంగా వనదేవతలు శ్రీసమ్మక్క-సారలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, ఆలయకమిటీ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిమితికి మించి కాంట్రాక్టు కార్మికులను నియమించవద్దు

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు**

**సామాజిక కార్యకర్త బాబూరావు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో కాంట్రాక్టు కార్మికుల టెండరులో పరిమితికి మించి కాంట్రాక్టు కార్మికులను నియమించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం లంకమల్లారం గ్రామంలోని టీజీటీడబ్ల్యూయూఆర్‌జేసీ (బాలికల) నందు విద్యార్థులకు స్పర్శ లెప్రొసీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది సత్తమ్మ, తరంగిని, జానకి, రాంప్రసాద్, శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**వైద్యురాలు దుర్గాభవాని**

*పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 13.*



మండల పరిధిలో గల గ్రామాల స్థానిక ప్రజలు వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గా భవాని కోరారు. మండల పరిధిలోని తోగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నిక్షేయ్ శివిర్ వందరోజుల ప్రణాళికలో భాగంగా ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో చెస్ట్ ఎక్స్‌రే, రక్త పరీక్ష, తెమడ పరీక్షలు నిర్వహించినట్లుగా ఆమె తెలిపారు. క్షయ వ్యాధి లక్షణాల పై అవగాహనా కల్పించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

## స్కూల్కు లేటుగా వచ్చినందుకు యాజమాన్యం దాష్టికం

**గేటుబయట మండుటెండలో పిల్లలను నిలబెట్టిన వైనం**

**యాజమాన్యం తీరుపై మండిపడుతున్న తల్లిదండ్రులు**

*బూర్గంపహాడ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

పాఠశాలకు ఆలస్యంగా వచ్చారని ఓ ప్రయివేటు స్కూల్ యాజమాన్యం చిన్నారులు అని కూడా చూడకుండా మూడు గంటల పాటు మండుటెండలో నిలబెట్టి పనిష్మెంట్ ఇచ్చిన ఘటన మండల పరిధిలోని మోరంపల్లిబంజర్లో గురువారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మోరంపల్లిబంజర్ గ్రామంలో ఓ స్వచ్ఛంద సంస్థ పేరుతో నిర్వహిస్తున్న ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం ముగ్గురు చిన్నారులు స్కూల్కు గురువారం ఆలస్యంగా వెళ్లడంతో ఆ పాఠశాల యాజమాన్యం ఆ ముగ్గురు పిల్లలను గేటుబయటకు పంపి మూడు గంటల పాటు మండుటెండలో నిలబెట్టి పనిష్మెంట్ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న చిన్నారుల తల్లిదండ్రులు పాఠశాల హెచ్ఎంను ప్రశ్నించడంతో ఆమె దురుసుగా ప్రవర్తించి టీసీ కూడా ఇచ్చి పంపుతానని బెదిరించినట్లు వాపోయారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి పాఠశాలకు చేరుకొని విద్యార్థులను పాఠశాలకు అనుమతించారని తెలిసింది. పాఠశాల సమయం దాటి పిల్లలు వస్తే మందలించాలే తప్ప ఇలా అమానుషంగా ప్రవర్తించి చిన్న పిల్లలు అని కూడా చూడకుండా గంటల తరబడి ఎండలో నిలబెట్టడమేమిటంటూ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఆ పాఠశాల ఉపాధ్యాయుల్లో కొందరు యాజమాన్యం తీరుపై మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా గతంలో కూడా ఈ పాఠశాలలో పిల్లలు ఫీజులు చెల్లించలేదని ఆరుబయట నిలబెట్టి వెనక్కు పంపిన పరిస్థితి కూడా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఓ స్వచ్ఛంద సంస్థ పేరుతో పాఠశాల నడుపుతూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రయివేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

## ఎస్ఐగా పదోన్నతులు పొందిన విజయ్‌కుమార్‌కు సన్మానం

*దుమ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



ఎస్ఐ పదోన్నతులు పొందిన విజయ్ కుమార్‌ను శాలువాల తో గురువారం ఘనంగా సన్మానం చేశారు. మండల కేంద్రం స్థానిక పోలీస్‌స్టేషన్ లో విజయ్‌కుమార్ ఏఎస్ఐగా విధులు నిర్వహించి ఎస్ఐగా పదోన్నతులు పొందారని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. భవిష్యత్‌లో ఎన్నో పదోన్నతులు పొందాలన్నారు. హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, పోలీసులు రాకేష్, కుమార్, శిరిష, నాగభవ్య, రాజు, వేణు, మురళి పాల్గొన్నారు.

# ఇల్లందులో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా జడ్జి..

### ఆశ్రమ పాఠశాలల ఆకస్మిక తనిఖీ..

### సబ్ జైలు, కోర్టు సందర్శన..

*ఇల్లందు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి ఇల్లందులో గురువారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని పలు గిరిజన ఆశ్రమ పాఠశాలలు, గిరిజన వసతి గృహాలను న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ సివిల్ జిల్లా జడ్జి జి. భానుమతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ బీసీ హాస్టల్లతోపాటు



మండలంలోని సుభాష్ నగర్ వద్దనున్న బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. మెనూ ప్రకారం సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా అని



విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లోని పరిసరాలు, వంటశాలలను పరిశీలించారు. నిత్యం పరిశుభ్రతను పాటించాలని బాధ్యులకు తగు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు. సబ్ జైల్లో రికార్డుల పరిశీలన.. ఇల్లందు సబ్ జైలును సందర్శించి పలు రికార్డులను ఆమె పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారాన్ని అందిస్తున్నారా లేదా అని ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాదిని నియమిస్తామని అన్నారు. ఇల్లందు కోర్టు సందర్శన..ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ కోర్టును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పుష్పగుచ్ఛంతో ఘనంగా స్వాగతం పలికి శాలువాతో ఆమెను సత్కరించారు. అనంతరం జరిగిన బార్ కౌన్సిల్ సమావేశంలో జడ్జి భానుమతి పాల్గొన్నారు. మార్చి 8న జరగబోయే లోక్ అదాలత్ లో వీలైనన్ని కేసులు రాజీ పడే విధంగా కృషి చేయాలని నియోజకవర్గ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో



న్యాయవాదులు నిరంజన్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రవికుమార్, కార్యదర్శి కె. ఉమామహేశ్వర రావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తీక్, సీనియర్ న్యాయవాదులు పి.బాలకృష్ణ, టి.ప్రభాకర్, పి.జయప్రకాష్, పి.అనిల్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కిన్నెరసాని వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే సహించేది లేదు.

### ఆదివాసి సంక్షేమ పరిషత్

*గుండాల. ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

మండలంలో ప్రవహిస్తున్న కిన్నెరసాని వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే సహించేది లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర సెక్రటరీ ఈసాల సురేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ భద్రాద్రి జిల్లా అత్యవసర సమావేశం గురువారం జిల్లా అధ్యక్షులు జు.ది. దొర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఈసాల సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గుండాల మండలం లో గల జీవనది అయిన కిన్నెర సాని వాగులో అక్రమ ఇసుక వ్యాపారం రాజ్యం ఏలుతుంటే, చట్టాలను అమలు చేయవలసిన మండల స్థాయి, జిల్లాస్థాయి అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సరి అయింది కాదన్నారు. ప్రశ్నించాల్సిన ఆదివాసి రాజకీయ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వారి పని కానట్టు, నిర్లక్ష్యం వహించడం వల్ల కొంతమంది గిరిజనేతర బడా బాబులు ఎటువంటి అనుమతులు లేకుండా ఏజెన్సీ ఆదివాసి చట్టాలను, వోల్టాచట్టం,గ్రౌండ్ వాటర్,మైనింగ్, ఎన్విరాన్మెంట్,పీసాచట్టం,1/70 చట్టం అనేక చట్టాలను తుంగలో తొక్కి, ఆదివాసీలకు, ప్రభుత్వానికి చెందవలసిన కోట్ల రూపాయల విలువ గల ఇసుక ను వ్యాపారం చేస్తుంటే, ఈ ప్రాంతంలో ప్రజాస్వామ్యం,ప్రభుత్వ పరిపాలన ఉన్నట్టా?



లేనట్టా? అని ప్రశ్నించారు. ఆదివాసుల చట్టాలను హక్కులను కాపాడవలసిన అధికారులు స్థానిక రాజకీయ నాయకులే మైదాన ప్రాంత గిరిజనేతరులను ప్రోత్సహించి వారు ఇచ్చే ముడుపుల కొరకు చట్టాలను లెక్క చేయక దోచి పెడుతుంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. ఈ చట్టాల పైన అవగాహన కల్పించవలసిన పీసా కోఆర్డినేటర్లు చేత ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గుండాల,ఆళ్లపల్లి, మణుగూరు,పినపాక చర్ల,దుమ్ముగూడెం లలో చైతన్య కార్యక్రమాలు చేపట్టి ఇలాంటి అక్రమ వ్యాపారం సాగించే విధంగా గిరిజనేతలను ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులకు బుద్ధి చెప్పే రోజులు తొందరలోనే ఉన్నాయని దానిని గమనించి కొన్ని రాజకీయ పార్టీలు మసులుకోవాలని లేకపోతే ఈ ప్రాంతంలో వారి పార్టీలకు ముప్పు తప్పదని హెచ్చరించారు. ఆదివాసి చట్టాలను తుంగలో తొక్కి రాజకీయ నాయకుల బెదిరింపులకు తలొగ్గి, అర్ధరాత్రి రిస్క్ చేసి అక్రమ ఇసుక తరలిస్తున్న వారిని పట్టుకుని మండల ఆఫీసర్లకు అప్పచెప్పిన యువతను ప్రోత్సహించడం మాని, దొంగలకు కొమ్ము కాసి వారి పైన ఎటువంటి యాక్షన్ తీసుకోకుండా ఎటువంటి యాక్షన్ లేకుండా వదిలి పెడుతున్న మండల స్థాయి అన్ని శాఖల అధికారుల పైన కలెక్టర్,పిఓకు,కమిషనర్లకు కంప్లైంట్ చేసి వీరిపైన చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు.గుండాల మండలానికి వచ్చిన లీబి విళినిబిళీ, ది ది రోడ్లు నిర్మాణ పనులను స్థానిక ఆదివాసీల చేతనే నిర్మించాలి లేకపోతే ప్రభుత్వ అధికారుల చేత నిర్మించాలి అంతేగాని స్థానికేతరులైన గిరిజనేతర వ్యక్తుల చేత సీసీ రోడ్ల నిర్మాణం చేపడితే కచ్చితంగా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాటి వెంకటేశ్వర్లు రాష్ట్ర కార్యదర్శి.జిల్లా కోశాధికారి సోలం రామారావు .గూండాల మండల అధ్యక్షులు పునెం రమనబబు.మణుగూరు కార్యదర్శి కంగల ప్రవీణ్.టేకులపల్లి కార్యదర్శి కొరం ఋ. గొగ్గెల సుధాకర్. జబ్బ సుదర్శన్.కొడెం.రమేష్ వేణు.మొదలగువారు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

*టేకులపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పర్యటించి ఉపాధ్యాయుల పలు సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు.....మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే, రాజకీయాలకతీతంగా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇస్తూ బంజారా ఉపాధ్యాయులకు, ప్రజలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కార్యదర్శి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బి ఎం విజయనిర్మల, జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్, టేకులపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.మోతిలాల్, బి. రమేష్ బాబు ,టేకులపల్లి ఎంఈఓ ఏ .జగన్ , పి జి హెచ్ ఎం జోగా. రవి ,ఇల్లందు మండల అధ్యక్షులు డి. రమేష్ , ఎం. రమణ , మంగ్య ,బాలాజీ , రాందాస్ , వెంకట రామయ్య , శంకర్ , కస్నా , మంగీలాల్ మరియు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం

*టేకులపల్లి, ప్రభాతవార్త:*

టేకులపల్లి మండలం లచ్చా తండా గ్రామానికి చెందిన గుగులోత్ సక్రియ అనారోగ్యంతో మృతి చెందగా



విషయం తెలుసుకున్న నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మృత దేహానికి నివాళు లర్పించి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, రెడ్యానాయక్,మూడు సంజయ్ సాములు బానోతు రవి తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

### 20 న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి.



*గుండాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త.*

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే వందరోజులల్లో అమలు చేస్తామని ప్రకటించింది కానీ అధికారంలోకి వచ్చి14 మాసాలైనా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం,(తి।గినీ)జాతీయ కన్వీనర్ ముక్తిసత్యం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి అరెం నరేష్, అన్నారు. ఈ సందర్భంగా రోల్లగడ్డ గ్రామంలో జరిగిన గ్రూప్ మీటింగ్లో వారు పాల్గొని మాట్లాడుతూ రైతు భరోసా 15000 ఎకరాకు, మహిళలకు మహాలక్ష్మి పథకం క్రింద ప్రతి మహిళకు నెలకు2500, వృద్ధాప్య పింఛన్ 4000, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, కొత్తగా పెళ్లి అయిన వధూ,వరులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు తో పాటు తులం బంగారం లాంటి అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే అమలు చేయడంలో అధికార పార్టీ విఫలమైందని విమర్శించారు. ఈ హామీల అమలు కొరకు సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఈ కార్యక్రమం కు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలిపి అధికార కాంగ్రెస్ పార్టీకి కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ మండలనాయకులు పునెం పొట్టయ్య,బుఖ్య వెంకన్న, పూణెం నరసయ్య (పటేల్) ఈసం రామస్వామి , ఈసం గిరిబాబుతదితరులు పాల్గొన్నారు.

### దుమ్ము ధూళితో అనారోగ్య బారిన పడుతున్నాం

#### సింగరేణి అధికారుల వాహనాలను అడ్డుకున్న గ్రామస్తులు..



*.టేకులపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

గత 23 ఏళ్లుగా పెట్రాంచెలక స్టేజి గ్రామం మీదుగా బొగ్గు తోలుకుంటూ పైసా కూడా అభివృద్ధి చేయలేదంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గురువారం బొగ్గు టిప్పర్లను, సింగరేణి అధికారుల వాహనాలను గ్రామస్తుల అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి యాజమాన్యం మా బతుకుల్లో దుమ్ము కొడుతూ మా జీవితాలను సర్వనాశనం చేస్తుందంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతమైన దుమ్ముతో నిమిషం కూడా ఉండలేని పరిస్థితి నెలకొందని దుమ్ము వల్ల సంబంధిత వ్యాధులతో అనారోగ్యాలకు గురై ఆస్పత్రుల పాలవుతున్నామంటున్నారు . గ్రామస్తులు ఆందోళనలతో మూడు గంటలు పైగా ఒగ్గు టిప్పర్లు నిలిచిపోయాయి. సింగరేణి సీనియర్ సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి గ్రామస్తులతో చర్చించారు. బోడు ఎస్సై పి. శ్రీకాంత్ అక్కడకు చేరుకొని వారికి నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

## వాగ్దానాల అమలులో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం

### ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ గెలుపు తథ్యం



*కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలుపు బీఆర్ఎస్ పార్టీదేనని ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల ఉపాధ్యక్షులు మల్లెంపాటి శ్రీనివాసరావు, సామ మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కాట్రాల రాంబాబు అన్నారు. కామేపల్లిలో గురువారం నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల నాటి వాగ్దానాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఎన్నికలకు ముందు ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేశాక అట్టి హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగించారని ఆరోపించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు కంకణబద్దులుగా ఉన్నరని అన్నారు. గ్యారెంటీల పేరుతో మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వంను సాగనంపటమే ధ్యేయంగా ప్రజలు ఎన్నికల కొరకు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారనితెలిపారు. రాబోయే స్దానిక సంస్ధలు ఎన్నికలలో కూడా అధికార పార్టీని మట్టికరిపించి బీఆర్ఎస్ పార్టీ అన్ని స్దానాల్లో జయకేతనం ఎగరవేయడం ఖాయమన్నారు. అతి కొద్ది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను చవి చూడటం సిగ్గుచేటని విమర్శించారు. అవకాశవాద పార్టీకి బుద్ధి చెప్పి అభివృద్ధి సంక్షేమం కొరకు గులాబీ పార్టీని గెలిపించేందుకు పార్టీ శ్రేణులంతా ఇప్పటినుండే నిరంతరం సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మూడు కృష్ణప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, బోడేపూడి వీరప్రతాప్, మండల నాయకులు అజ్మీర రాజానాయక్, కొనకంచి శంకర్‌రావు, ఎన్. సూర్య, బట్టు శంకర్ నాయక్, చిప్పలపల్లి శ్రీనివాసరావు, ముత్యం రామకృష్ణ, దారావత్ రాందాస్ నాయక్, కన్నమాల వెంకటేశ్వర్లు, కన్నమాల రాంబాబు, మేదర శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్, గండమాల చందర్‌రావు, అజ్మీర కుమార్, అజ్మీర రామకోటి, వినయ్, బత్తుల వెంకటస్వామి, ఫైయాజ్ అహ్మద్, రాయల చిన్నవెంకటేశ్వర్లు, పుచ్చకాయల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండల బీఆర్ఎస్ సమన్వయ కమిటీ ఏర్పాటు

*కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*





మండల కేంద్రమైన కామేపల్లిలో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ మండల పార్టీ సమావేశంలో ఏకగ్రీవంగా ముఖ్య నాయకులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామ స్దాయి నుండి మండల స్ధాయి వరకు పార్టీ బలోపేతం, రానున్న స్దానిక సంస్ధల ఎన్నికల్లో విజయ సాధన, ప్రజా సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారంటీల అమలు, సర్కారు వైఫల్యాలను అడుగడుగున ఎండగట్టేందుకు గాను కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి గౌరవ సలహాదారులుగా కామేపల్లి మాజీ సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి వ్యవహరిస్తారు. అదే విధంగా కమిటీ సభ్యులుగా వడియాల కృష్ణారెడ్డి, అంతోటి అచ్చయ్య, బోడేపూడి వీర ప్రతాప్, కాట్రాల రాంబాబు, భట్టు శంకర్ నాయక్, మూడ్ కృష్ణ ప్రసాద్ నాయక్, మల్లెంపాటి శ్రీనివాసరావు, నునావత్ సూర్య, అజ్మీరా రాజు నాయక్, చిప్పలపల్లి శ్రీనివాస్‌రావు, అజ్మీరా రాంకోటి ఎన్నికైయ్యారు.

## జలగం అనుచరుడు కృష్ణమూర్తి మృతి

### మాజీ సర్పంచ్ కి జలగం, సండ్ర, లు సంతాపం





*సత్తుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ఉమ్మడిఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు కుటుంబానికి అత్యంత సన్నిహితులు గంగారం గ్రామ మాజీ సర్పంచ్, సొసైటీ డైరెక్టర్ రాచమల్ల కృష్ణమూర్తి గురువారం మృతి చెందారు. ఈయన గత కొన్ని రోజులగా అనారోగ్యంగా ఉంటూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. కృష్ణమూర్తికి భార్య ఇద్దరు కుమారులు కుమార్తె సంతానం. సర్పంచ్ గా ఐదేళ్లపాటు గంగారం గ్రామ అభివృద్ధికి కృష్ణమూర్తి ఎన్నో సేవలు చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. జలగం కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటున్న కృష్ణమూర్తి మృతి సమాచారం తెలియగానే మాజీ మంత్రివర్యులు జలగం ప్రసాదరావు, అలాగే మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య లు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పలువురు సంతాపం : గంగారం మాజీ సర్పంచ్ గా ఎన్నో సేవలు అందించిన రాచ మల్ల కృష్ణమూర్తి అకాల మృతి పట్ల ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ డెవలప్మెంట్ సొసైటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరావు సంతాపం వ్యక్తం చేశారు. కృష్ణమూర్తి సర్పంచ్ గా ఐదేళ్లు గ్రామ అభివృద్ధికి చేసినా సేవ లు మరువలేని అని, అనంతరం ఉపాధ్యాయుడిగా పిఈటిగా ప్రభుత్వ ఉద్యోగాలు చేసి రిటైర్డ్ అయి ప్రజలకు సేవలు అందిస్తూ వస్తున్నారని శ్రీరామ వెంకటేశ్వరావు అన్నారు. బేతుపల్లి చెరువు సొసైటీ చైర్మన్ ఒకే కన్నారావు, మాదిరాజు వాసు, మోదు వెంకటేశు, దాసరి మాధవరెడ్డి, డాక్టరు జనార్దన్ బాబు సుగ్గుల బాబురావు, వందనపు భాస్కరరావు, మరికంటి కృష్ణ, లా తోపాటు పలువురు మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## స్థానిక సమరానికి సన్నద్ధం కావాలి



*కూసుమంచి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త) :*

సీపీఐ గ్రామశాఖ మహాసభ పార్టీ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ గుండెపొంగు మల్లేష్ అధ్యక్షతన గైగొళ్లపల్లి గ్రామంలో గురువారం నిర్వహించారు, ఈ కార్యక్రమం అమరజీవి సంగబత్తుల వెంకటరెడ్డి ప్రాంగణంలో నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి, అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో మౌలానా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఉమ్మడి గైగొళ్లపల్లి గ్రామంనుంచి ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలకు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. కలిసి వచ్చే పార్టీలతో పనిచేసి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రామ్మూర్తి నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు, అనంతరం పార్టీ గ్రామశాఖ కమిటీని 16మందితో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి నాయక్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్ల లింగయ్య, నాయకులు కత్రోజు పాండురాంగాచారి, సంగాబత్తుల ఉపేందర్‌రెడ్డి, సత్యం, అల్లి వెంకటేష్, జిల్ల నాగరాజు, శ్రీకాంత్, ప్రశాంత్, రైతుసంఘం నాయకులు రాంకోటి, జగన్, జిల్ల నాగరాజు, జిల్ల సైదులు, నరేష్‌రెడ్డి, తేలు వెంకన్న, తురక వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




## గండుగులపల్లిలో ఆయిల్‌ఫిల్లింగ్ కేంద్రం అవసరం



*దమ్మపేట రూరల్, పిబ్రవరి13, ప్రభాతవార్త :*

గండుగులపల్లి లోని రైతులకు ఆయిల్ ఫిల్లింగ్ కేంద్రం ఎంతో అవసపరమని , అట్టి కోర్కెను నేటితో తీర్చుతున్నామని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ తెలిపారు. మండలంలోని గండుగులపల్లి గ్రామంలో గురువారం శ్రీనివాస పెట్రో మార్కెట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం కొద్దిసేపు వినియోగదారులకు నేరుగా పెట్రోలు పోశారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గతంలో ఇదే గ్రామంలో ఒక పెట్రోలు బంక్ ఉండేదని, దాని వలన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గండుగులపల్లి పరిసర ప్రాంత నివాసులకు, రైతాంగానికి వ్యవసాయ యంత్రసామాగ్రికి అవసరమైన ఇందనాలు తీసుకోవాలంటే దమ్మపేట, లేదా సత్తుపల్లి పట్టణాలకు దగ్గరలో ఉన్న ఫిల్లింగ్ కేంద్రాలకు గిరిజనులు వెళ్ళాల్సి వస్తుందని అన్నారు. నాటి పెట్రోలు బంక్‌లో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలిచ్చారనే ఆరోపణలతో రైతుల ఫిర్యాదుల మేరకు అధికారులు దానిని మూసివేశారన్నారు. వినియోగదారులకు ఇబ్బంధి లేకుండా, నాణ్యతలో మోసాలకు పాల్పడకుండా నిజాయితీగా పెట్రో మార్కెట్‌ను కొనసాగించాలని యాజమాన్యానికి సూచించారు. ప్రజలు అంటే వ్యాపారానికి దేవుళ్ళతో సమానమని, వినియోగదారుల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని, క్వాలిటీ, క్వాంటిటిలో రాజీ పడకుండా వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్ధానికంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు, పెట్రో మార్కెట్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## జామా మజీద్ అధ్యక్షుడిగా షబ్బీర్

*దమ్మపేట,ఏజెన్సీ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



:మండల కేంద్రంలోని మజీద్ లో గురువారం నిర్వహించిన నూతన కమిటీ ఎన్నికలలో అధ్యక్షుడిగా షేక్ షబ్బీర్ మహమ్మద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ లో ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ వలి, కోశాధికారిగా షేక్ ఇమ్రాన్ ఎన్నికయ్యారు. తనకు అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహాయ సహకారాలతో మజీద్ అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా షబ్బీర్ అన్నారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.

## మహిళా న్యాయమూర్తిపై దాడికి ఖండన

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*

రంగారెడ్డి జిల్లా కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న 9వ అదనపు మహిళా న్యాయమూర్తిపై జీవితఖైదు అనుభవిస్తున్న ఒక ముద్దాయి గురువారం చేసిన దౌర్జన్యాన్ని కొత్తగూడెం బార్ అసోసియేసన్ ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. న్యాయమూర్తులపై, న్యాయవాదులపై, న్యాయశాఖ సిబ్బందిపై ఇటువంటి దాడులను ఏ మాత్రం సహించేది లేదు అని తీవ్రంగా హెచ్చరిస్తున్నాం. ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, న్యాయవ్యవస్థపై, న్యాయసంగ్రహ విధానంపై, న్యాయపాలనలో ఉన్న సమగ్రతపై జరిగిన ఘోరమైన దాడి అన్నారు. న్యాయమూర్తులు సమాజంలో న్యాయం బోధించే పవిత్ర బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. అలాంటి న్యాయమూర్తిపై దాడి జరగడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం. ఈ ఘాతుకానికి పాల్పడిన ముద్దాయిని కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నామన్నారు.

## సర్వోత్తమరెడ్డిని గెలిపించాలి



*వైరా,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*

వైరాలో పరుచూరి గార్డెన్స్‌లో పట్టణ బిజెపి కార్యకర్తల సన్నాహక సమావేశం పట్టణ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర పార్టీ నాయకులు అందరూ భారతీయ జనతా పార్టీ బలపరిచిన నల్గొండ,వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమరెడ్డి గెలుపును కాంక్షిస్తూ అసెంబ్లీ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. వరంగల్, ఖమ్మం, ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమరెడ్డిని గెలిపించాలని సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో అభ్యర్థి ఖమ్మం జిల్లా ఇంచార్జి శ్రీలతరెడ్డి, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్‌రాథోడ్, జిల్లా కార్యదర్శి బండారు నరేష్, చిలుకూరు రమేష్, బండారు నరేష్, కోసూరి గోపాలకృష్ణ, నల్లమోతు రమేష్, కోవిద మురళీకృష్ణ, సిరిపురపు ప్రసాద్, నరుకుల్ల వెంకటేశ్వరరావు, దుద్దుకూరి కార్తీక్, కల్తి రాంప్రసాద్, సంపసాల వరదరాజు, చింతనిప్పు రామారావు, ఓర్సు శ్రీను, పల్లెపాటి వెంకటేష్‌యాదవ్, చెరుకూరి కృష్ణారావు, కొల్లి సుధాకర్, పాలబోయిన కృష్ణకాంత్, మద్దినేని వెంకటసుభాష్, పొదిలి సాయి, కూరగాయల దిలీప్, అనిల్, ఏపూరి శ్రీనివాస్, దోసపాటి కళ్యాణ్, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

## ప్రేమే పునాదిగా నేడే ప్రేమికుల రోజు

*వైరా,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*

ప్రపంచవ్యాప్తంగా పాశ్చాత్య దేశంలో ప్రారంభమైన వాలెంటెన్స్ వారోత్సవాలు ఫిబ్రవరి7నుంచి 14 వరకు నిర్వహిస్తారు. చివరి రోజున వాలెంటెన్స్ దినం(ప్రేమికుల దినం) పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఈ వారోత్సవాలు తొలిరరోజున యువజంట ఒకరినొకరు గులాబీలు ఇచ్చి పుచ్చుకొని ప్రేమను వ్యక్తం చేసుకుంటారు. రెండో రోజు ప్రేమను ప్రకటిసూనత ప్రతిపాదించుకుంటారు. ఇలా ఒక్కరోజు ఒక్కో కార్యక్రమంలో దగ్గరవుతారు. రోమన్ క్యాథలిక్ చర్చికి చెందిన సెయింట్ వాలెంటెన్స్ యువ ప్రేమికులను ఏకం చేయడం ప్రేమకు పట్టాభిషేకం చేయడానికి తమ ప్రాణాలు సైతం అర్పించారు. ఆ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను ఆప్యాయతను ధైర్యంగా వ్యక్తం చేసుకోవడానికి ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళ్ళు చేసుకోవడానికి నిషేధించారు. నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్2 విధించిన వివాహ నిషేద ఆజ్ఞలను బేకాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకున్నారు. సెయింట్ వాలెంటైన్ ఆ యువ జంటలను ఏకం చేసూనత పెళ్లి పీటల వరకు తెచ్చాడు. తన నిషేద ఆజ్ఞలను విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన వాలంటైన్‌కు క్రీస్తు శకం 273 ఫిబ్రవరి14న మరణశిక్ష విధించారు. అలా సెయింట్ వాలెంటైన్ అమరత్వం పొందారు. ఆయన వర్ధంతి రోజునే వాలెంటెన్స్ దినంగా జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి వచ్చిందంటే ప్రేమ గాలిలో విరబోసిన సమయం పువ్వులు పూర్తిగా వికసించి ఉంటాయి. ప్రకృతి కూడా ప్రేమ భావనను ప్రతిబింబిస్తుంది. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి14న ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రేమను వాలెంటెన్స్‌డేగా జరుపుకుంటారు. భాగస్వామి జీవిత భాగస్వామి తల్లిదండ్రులు లేదా స్నేహితుల పట్ల ప్రేమైనా వాలెంటెన్స్‌డే అనేది అందరికి సంబంధించిన ఈ హృదయాన్ని కదిలించే ప్రేమ అనుభూతులు జరుపుకునే ఈరోజు ప్రేమికుల రోజు ప్రేమను తరచుగా ఎరుపు రంగుతో సూచిస్తారు. కాబట్టి ఈ రోజున చాలామంది ఎరుపు రంగు దుస్తులు ధరిస్తారు. తమ ప్రియమైన వారికి బహుమతులు పువ్వులు ఇస్తారు. వారితో నాణ్యమైన సమయాన్ని గడుపుతారు. తద్వారా ప్రేమను వారి సొంత మారర్గంలో జరుపుకుంటారు. నిజానికి వాలెంటెన్స్‌డే వేడుకలు ఫిబ్రవరి14 కంటే ఒక వారం ముందుగానే ప్రారంభమవుతాయి. దీనిని వాలెంటెన్స్ వీక్‌గా అంటారు. వాలెంటెన్స్ వీక్‌లోని ప్రతిరోజు ప్రేమ, సంబంధం గురించి ఏదో ప్రత్యేకత జరుపుకుంటుంది. వాలెంటెన్స్‌డే గొప్ప వేడుక ఒంటరిగా ఉన్న వారికి లేదా హృదయ విదారకంగా ఉన్నవారికి యాంటీ వాలెంటెన్స్ వీక్‌గా గుర్తించబడుతుంది అని అంటారు.

పాశ్చాత్య పోకడలు వద్దు

పాశ్చాత్య దేశాల్లో యువత లాంటి ప్రేమికులు వ్యక్తం చేసుకోవడం సర్వసాధారణం. కాని భారతీయ సంస్కృతిలో పాశ్చాత్య పోకడలకు ఆదరణ తక్కువ నేటి ఆధునిక డిజిటల్ యుగంలో యువతకు ప్రేమకు కామాని కూడా తేడా తెలియకుండా పోతుందని తల్లిదండ్రులు కుదిరించిన పెళ్లిళ్లలో లేదా ప్రేమ వివాహాల్లో ఏదైనా ఒకరికి ఒకరు పూర్తిగా అర్ధం చేసుకున్న తర్వాతే వివాహ బంధం ఏకమవుతారని తమ వైవాహిక జీవితాన్ని కడదాకా ఆస్వాదించాలని ఆదర్శ జంటగా కుటుంబ జీవనం గడపాలని అందరూ కోరుకుంటారు. వాలంటెన్స్‌డే ఒక ప్రేమ మూర్తికి తీసుకోవడంలో తప్పులేదు. కాని మొత్తంగా పాశ్చాత పోకడలు మన సమాజానికి మంచిది కాదని పెద్దలు చెబుతున్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు వీల్ చైర్స్ అందచేత



*కారేపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

సింగరేణి మండలములో వివిధపాఠశాలల లో విద్యానభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు చేతన ఫౌండషన్ ఆధ్వర్యంలో ఖమ్మం లో గురువారం వీల్ చైర్స్ అందచేశారు.మండల పరిధిలో గల గాంధీ నగర్, గేట్ కారేపల్లి, మాదారం, కోమాట్లగూడెం, సంద్రలగూడెం గ్రామాలకు చెందిన షేక్ జైన, కొర్ర అమ్ము, యాదళ్లపల్లి సాన్వి, జగటి స్రవంతి, మూతి ప్రవళిక లకు ఖమ్మం లో జరిగిన కార్యక్రమములో చేతన ఫౌండేషన్ ఫౌండర్ రవి వెనిగల్ల చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమములో టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ పుష్పాల రామారావు కారేపల్లి మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది వెంకట లక్ష్మి, చేతన ఫౌండేషన్ సభ్యులు నవీన్, రషీద్, ముత్తినేని సురేష్ పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా.. యువకుడు మృతి..

*కారేపల్లి: ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



ఇల్లందు ఖమ్మం ప్రధాన రహదారిలో సింగరేణి మండల పరిధిలోగల శాంతినగర్ సీతారాంపురం మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు ఫల్టీ కొట్టడంతో తీవ్ర గాయాల పాలైన డేరంగుల సాయి మృతి చెందాడు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కారు వెళుతున్న క్రమంలో కుక్కలు అడ్డు రావడంతో, వాటిని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డేరంగుల సాయి (30) అనే యువకుడికి తీవ్రగాయలు కాగా అతనిని స్థానికులు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న క్రమంలో పరిస్థితి విషమించి సాయి మృతి చెందాడు. కారులో ఉన్న మరో ఇద్దరు యువకులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.. ఖమ్మం నుంచి ఇల్లందుకు వస్తుండగా ఈ కారు ప్రమాదం చోటుచేసుకుంది. మృతుడు ఇల్లందు మండల బీఆర్ఎస్ నాయకులు డేరంగుల పోశం కుమారుడు. దీనికి సంబంధించి పోలీసులు విచారణ చేపట్టారు.

## దివ్యాంగులకు వయోవృద్ధులకు అల్పాహారం



*వైరా,ఫిబ్రవరి13,ప్రభాతవార్త:*

లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా, వైరా గ్రేట్ విజన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రైతువేదిక నందు వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ వైరా క్లబ్ అధ్యక్షులు లయన్ చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. ఐసిడిఎస్ అలిమికో సంస్థ వారు నిర్వహించిన ఉచిత పరికరాలు అందజేయు అవగాహన క్యాంపు అధికారులు ఏర్పాటు చేశారు. క్యాంపుకు విచ్చేసిన వారికి వయోవృద్ధులు వికలాంగులకు, శారీరక దివ్యాంగులకు ఇచ్చే వాకింగ్ స్టిక్స్, వాకర్స్ వినికిడి యంత్రాలు బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్స్ కృత్రిమ కాళ్ళు కోసం వైరా నియోజకవర్గం వైరా టౌన్ రైతువేదిక నందు నిర్వహించిన క్యాంపుకు లయన్ డాక్టర్ లగడపాటి శ్రీచరిత, డాక్టర్ అవినాష్ ఆర్థిక సహాయంతో 500 మందికి అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ అలిమికో సంస్థ వారు నిర్వహించిన క్యాంపును వైరా నియోజకవర్గ ప్రజలు అందరు పాల్గొని వారు అందిస్తున్న పరికరాలను జాగ్రత్తగా వాడుకోవాలని గతంలో కూడా అలిమికో సంస్థతో కలిసి క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఈ శిబిరంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి వందలాది మంది దివ్యాంగులు వృద్ధులు హాజరై తమకు అవసరమైన పరికరాలు కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి రాంగోపాల్‌రెడినడ, ఐసిడిఎస్ సిడిపివో బాలాత్రిపురసుందరి, జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, గంగవరపు కిషన్, సెక్రటరీలు జాలా పుల్లారావు, అబ్బూరి రమేష్, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, మరికంటి రాంగోపాల్, పులి కృష్ణార్జున్, గొల్లమందల బాబు, ఏపూరి రాజారావు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ప్రభుత్వ కళాశాల విద్యార్థి జేఈఈ మెయిన్స్ లో ప్రతి భవిద్యార్థికి 86 మార్కులు

*కారేపల్లి,ఫిబ్రవరి 13 ప్రభాత వార్త*



కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఎలాంటి లాంగ్ టర్మ్ శిక్షణ లేకుండా గ్రామీణ ప్రాంతానికి చెందిన కా రేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ విద్యార్థి పొట్ట విక్రం ఇటీవల ప్రకటించినజాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జేఈఈ) ఫలితాలలో 86 శాతంతో మార్కులతో అత్యున్నత ప్రతిభ కనబరిచారు.బుధవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎంపీసీ ద్వితీయ సంవత్సర విద్యార్థి పొట్ట విక్రమ్ మంచి ఉత్తీర్ణతతో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమారి విద్యార్థి విక్రమ్ ను అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రైవేటు కళాశాలలో సైతం సాధించలేనటువంటి ఉత్తీర్ణతను తమ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సాధించడం ఉపాధ్యాయుల కృషికి,విద్యార్థుల పట్టుదలకి నిదర్శనం అని అన్నారు.తల్లిదండ్రులు తమ ప్రభుత్వ కళాశాలపై నమ్మకం ఉంచి,తమ కళాశాలలో చేర్పించాలని, వారిని ఇంతకు పదిరెట్లు మెరుగైన ఫలితాలు సాధించి తీరుతామని అన్నారు.కళాశాలలో మెరుగైన బోధనతోపాటు పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయటం,ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధను కనబరచడం తమ కళాశాల ప్రత్యేకత అని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడమే తమ తమ లక్ష్యమని అన్నారు.ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి

*కారేపల్లి,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ఖమ్మంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలో రాష్ట్ర



సమాచార రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కారేపల్లి మండల పత్రిక విలేకరి కొత్తూరు శ్రీనివాసరావు కూతురు లావణ్య లహరి వివాహం గురువారం జిఎంఆర్ ఫంక్షన్ హాల్ ల్లో ఘనంగా నిర్వహించారు ఈ వివాహ వేడుకలో పొంగులేటి,రాందాస్ నాయక్,సిఐ తిరుపతిరెడ్డి,ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్,ఉమ్మడి ఖమ్మం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర రావు,ఖమ్మం టాస్క్ ఫోర్స్ ఎస్సై రామారావులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.సందర్భంగా మంత్రి పొంగలేటి శ్రీనివాసరెడ్డి నూతన వధువుకు పట్టు వస్త్రాలను బహూకరించారు.అనంతరం మంత్రి, ఎమ్మెల్యేలు మండల నాయకులతో ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా నాయకురాలు దొబ్బల సౌజన్య,రామ్మూర్తి నాయక్,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ,నర్సింగ్ శ్రీనివాస్,మల్లెల నాగేశ్వరరావు,ఎండి యాకూబ్ అలీ,పెద్ద బోయిన ఉమాశంకర్,మాజీ ఎంపీపీ బానోతు దేవ్లా నాయక్,మదగానివెంకటేశ్వర్లు,బొల్ల రమేష్,కుమార్,నాగవేణి,మంగ్యా నాయక్,తొగరా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యాలయం పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

### ఖమ్మం సిపి ని కోరిన పొంగులేటి...

సత్తుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

సత్తుపల్లి లోని భారతీయ జనతాపార్టీ కార్యాలయం పై ఆ పార్టీ సత్తుపల్లి మండలం అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ పై బుధవారం జరిగినదాడి ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం సిపి సునీల్ దత్ ని కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సహ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి కోరగా తప్పకుండా విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటానని సిపి హామీ ఇచ్చారు అని ఆ పార్టీ నాయకులు గురువారం పత్రికలకు తెలిపారు . ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమని పేపర్లో వచ్చిన వార్తను



సోషల్ మీడియాలో షేర్ చేస్తే తప్పేమున్నదని. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసిందేమీ లేదని ప్రజల గ్రహించి తిరగబడతారేమోనని అభద్రతా భావంతో ఇటువంటి చర్యలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతున్నదని పొంగులేటి ఆరోపించారు. ,



భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై దాడి చేస్తే సహించేది లేదని పార్టీ కార్యకర్తల జోలికొస్తే ఊరుకునేది లేదని, దాడి సంఘటన విషయాలను పార్టీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్,నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు ని, పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు ని పొంగులేటి ఫోన్లో అడిగితెలుసుకొన్న అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు పత్రికలకు తెలిపారు.

## వేతనాల కోసం మోకాళ్ళపై నిరసన




కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కల్లూరులో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి ముందు వేతనాల కోసం మోకాళ్ళపై నిరసన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, కాంట్రాక్టర్లకు చలనం లేదని, జనవరి నెలలో సమ్మె నోటీస్ ఇచ్చినా కూడా రెండవ నెలలు స్పందన లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గత వారం రోజులుగా పలు విధాలుగా రోజు వారి కార్యక్రమంలో భాగంగా వేతనాల కోసం నిరసన చేస్తూ ఆందోళన కార్యక్రమం చేస్తున్నా స్పందన లేకపోవడంతో ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు ఇబ్బందులు పడుతున్నారని, గత ఏడు నెలల క్రితం సమ్మె నోటీస్ ఇస్తే వేతనాలు వేశారని మళ్ళీ సమ్మె నోటీస్ జనవరి నెలలో ఇచ్చామని నాలుగు నెలలుగా కార్మికుల జీతాలు ఇవ్వడంలో కాంట్రాక్టర్, ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని అన్నారు. గత వారం రోజులుగా ప్రతి రోజు ఒక గంట నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆసుపత్రి అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్నామని దండు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సత్తుపల్లి డివిజన్ మహిళా సమైక్య కన్వీనర్ షేక్ రంజాన్‌బి, ఏఐటియూసి మండల నాయకులు దామాల దయాకర్‌రావు, ఆసుపత్రి కార్మికులు వంశీ, ప్రమోద్, నాగమణి, కోటేశ్వరి, సరోజిని, జాన్‌బి తదితరులు పాల్గొన్నారు.

## ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శిగా మాధవ్‌నాయక్ ఎన్నిక

కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:



అఖిలభారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ 19వ త్రైవార్షిక మహాసభలు ఈ నెల 12, 13 తేదీల్లో నాగపూర్‌లో జరిగింది. బీఎంఎస్ ఆలిండియా ఉప ప్రధాన కార్యదర్శి సురేంద్రకుమార్ పాండే ప్రారంభించగా, మొదటిరోజు బొగ్గు పరిశ్రమల ఇంచార్జి, సీఎంపీఎఫ్ ట్రస్టు బోర్డు మెంబర్ కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. రెండవ రోజు కేంద్ర బొగ్గు శాఖా మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎంఎస్ జాతీయ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కార్మిక పక్షపాతి, కార్మిక బంధు, ఎల్లప్పుడు కార్మికుల శ్రేయస్సు కోసం తపిస్తూ కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడే మాధవ్ నాయక్‌ను రెండవ సారి బీఎంఎస్ జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాధవ్ నాయక్ మాట్లాడుతూ... తిరిగి జాతీయ కార్యదర్శి గా అవకాశం కల్పించిన జాతీయ నాయకులకు ముఖ్యంగా బిఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జ్ కొత్త కాపు లక్ష్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి కార్మికుల తరపున మరియు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కొత్తగూడెం తరపున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

## డ్రైన్లలో పూడిక తీత పనులను పరిశీలించిన ఎంపిడిఓ



తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

తల్లాడ గ్రామపంచాయితీలో డ్రైన్లలో పూడిక తీత పనులను ఎంపిడిఓ ఎం.చంద్రమౌళి గురువారం పరిశీలించారు. తల్లాడలో పాత తహశీల్దార్ కార్యాలయం సమీపంలో డ్రైన్లలో పూడిక తీత పనులు జరుగుతుండగా ఎంపిడిఓ ఎంపిఓ వై. సురేష్, పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైన్లలో పూడిక పనులను సిబ్బంది ఎప్పుడికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.

## గురు కులాల పనివేళలు మార్చాలి



పెనుబల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా, శాస్త్రీయంగా నిర్ణయించాలని టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి డిమాండ్ చేశారు. గురువారం టీఎస్ యూటిఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. అనంతరం మండల కేంద్రంలో జి.వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి విద్యారంగం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఆదర్శవంతమైన పనితీరు కనబరిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డిని మరోసారి ఎమ్మెల్సీగా అత్యధిమ మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించడానికి కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్య

కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

కల్లూరులోని ఖాన్‌ఖాన్‌పేట చౌదరి హోటల్ వెనుకగల ఎస్టీ కాలనీలో బెజవాడు శ్రీను (26) పెళ్ళి కావడం లేదని ఎన్ని సంబంధాలు చూసినప్పటికీ తన తోటి వారికి పెళ్ళిళ్ళు అయిపోతున్నాయని, తనకు పెళ్ళి కావట్లేదనే ఆలోచనలో ఉండి త్రాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి చెల్లెలు శోభారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




సత్తుపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పనలో భాగంగా కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ఆదేశాల మేరకు సత్తుపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని కిష్టారం ప్రాజెక్టు మేనేజర్ బుడగం రామకృష్ణ ప్రారంభించగా వివిధ ప్రాంతాల నుంచి పలువురు ఈ వైద్య శిబిరానికి రాగా వైద్యాధికారులు డాక్టర్ శిరీష వివిధ పరీక్షలు జరిపి వారికి ఉచిత మందులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి పంచాయతీ సెక్రటరీ అఖిల్ వెల్ఫేర్ అధికారి విజయ సందీప్, గ్రామస్తులు జగదీష్ వైద్య సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

పినపాక ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శుక్రవారం ఉదయం గం. 9.00ల నుండి గం. 12.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తల్లాడ విద్యుత్ ఎఈ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గొల్లగూడెం, మంగాపురం, రెడ్డిగూడెం, అంబేద్కర్ నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## అనుమతులు లేకుండా నిర్మిస్తున్న విగ్రహాలను తొలగించాలి



తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

తల్లాడ పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్‌లో ఎలాంటి అనుమతి లేకుండా బిజెపి నాయకులు నిర్మిస్తున్న విగ్రహాలను తొలగించుటకు మండల కాంగ్రెస్ పార్టీ తరపున తహశీల్దార్‌కు, ఎంపిడిఓకు, పంచాయితీ ఈఓకు, తల్లాడ ఎస్సైకు, ఖమ్మం జిల్లా కలెక్టర్‌లకు నాయకులు గురువారం వినతిపత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్‌కుమార్, రాయల రాము, వారాల అజయ్, షేక్ జమాల్, నరసింహారావు, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సంతుసేవాలాల్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయండి

కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి శ్రీశ్రీశ్రీ సంతుసేవాలాల్ జయంతి ఉత్సవాలు పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామంలో ఈ నెల 15వ తేది ఉదయం గం. 9.00లకు ప్రారంభమవుతున్నట్లు కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల బంజారా సోదర, సోదరీమణులు, ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అర్థరాత్రి అక్రమ రవాణా..!!

**చీకటి వ్యాపారానికి చిరునామాగా పోచారం క్వారీ**
**ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మైనింగ్ మాఫియా**
**అనుమతులు గోరంత.. తవ్వేది కొండంత.. అడ్డుకోవాల్సిన అధికారులంతా గాఢ నిద్రలో..**
**కోట్లు సంపాదించే వ్యాపారులు**
**క్వారీలల్లో.. అక్రమ మార్గంలో ప్రభుత్వ ఆదాయానికి గండి**
**పరిమితికి మించి లారీలలో రాయి తరలింపు**
**చోద్యం చూస్తున్న రెవెన్యూ, రవాణా, మైనింగ్, పోలీస్ అధికారులు**



*కూసుమంచి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)*

కూసుమంచి రెవెన్యూ పరిధి పోచారం గ్రామంలో నిర్వహిస్తున్న క్వారీ యాజమాన్యం తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపజేసుకుంటుంది. తెల్లవారింది మొదలు బాంబుల మోతలు, డ్రిల్లింగ్ శబ్దాలతో హోరెత్తించి రాత్రయితేచాలు అసలు రంగు బయట పడే విధంగా



వ్యవహరిస్తున్నారు. అర్థరాత్రి లారీలలో తమ అక్రమ సామ్రాజ్యానికి అడ్డు పడేవారే లేకుండా అధికారులందరినీ మామూళ్ళ మత్తు నిద్రలోకి దింపి లారీలలో యథేచ్ఛగా గ్రానైట్ రాయిని తరలించుకుని పోతున్నారు. అడిగేవారే లేకుండా పోయే సరికి పోచారం క్వారీ నిర్వాహకులకు అడ్డు చెప్పే వారే లేకుండా పోయారు. కోట్ల



రూపాయల ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సాయంత్రం సమయంలో లారీలు రప్పించుకుని రాత్రి సమయంలో ఇష్టారాజ్యంగా పరిమితికి మించి లోడింగ్ చేసి రహదారిగుండా వెళ్లే వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తూ తమ దందా కొనసాగిస్తున్నారు. అధికారులు గాఢ నిద్రలో..వ్యాపారులు క్వారీలలోపోచారం క్వారీ యాజమాన్యం సంబంధిత రెవెన్యూ, మైనింగ్, రవాణా, పోలీస్ అధికారులందరికీ మామూళ్ల మత్తు చూపి వారంతా గాఢనిద్రలో ఉండగా వ్యాపారులు అర్థరాత్రి ఇష్టారాజ్యంగా గ్రానైట్ రాయి తరలించుకుని పోతున్నారనే విమర్శలూ లేకపోలేదు. ఈ తతంగం అంతా ప్రతిరోజు నిత్యం జరుగుతున్నా ఏ ఒక్కరూ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు
తావిస్తోంది. క్వారీ యజమానులకు ఎంత వరకు అనుమతులు ఉన్నాయో పట్టించుకునే నాథుడే కరువయ్యారని పలువురు బహిరంగంగా చర్చించుకోవడం కొసమెరుపు.ఆ లారీలకు అనుమతులు ఉన్నాయా..??గ్రానైట్ తరలించే లారీలకు పరిమిట్లు, ఎంత లోడు తరలించాలనే నిబంధనలు ఇప్పటి వరకు పట్టించుకున్న అధికారి లేడంటే అతిశయోక్తి కాదు. కోట్ల విలువైన ఖనిజం తరలించుకుని పోతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వెనుక ఆంతర్యమేందో ఇట్టే అర్థమవుతుంది. రవాణా శాఖ అధికారులు కానీ, మండల పోలీసులు కానీ అక్కడ ఏం జరుగుతుందో అని కనీసం పట్టించుకోకపోవడంతోనే క్వారీ యజమానులు ఆడిందే ఆట..పాడిందే పాటగా అక్రమ వ్యాపారం సాగుతుంది.ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి..అధికారులకు మామూళ్లు గ్రానైట్ అక్రమ రవాణా, ఇతరత్రా వ్యవహారాలను అడ్డుకోవాల్సిన మైనింగ్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు మిన్నకుంటున్నారు. వారికి భారీ ఎత్తున మామూళ్లముట్టడమే ఇందుకు కారణమన్న ఆరోపణలున్నాయి. మైనింగ్ అధికారులకు నెలవారీ మామూళ్లు, రెవెన్యూ, పోలీసు అధికారులకు ఆరు నెలలకోసారి కమీషన్‌లను గ్రానైట్ క్వారీ నిర్వాహకులు ముట్టచెప్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రాంగ్‌రూట్‌లో అక్రమంగా తరలిపోతున్న గ్రానైట్‌పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## చెల్లెమ్మా టీ ఇవ్వు.. నీకు అంతా శుభమే జరుగుతుంది

**-మంత్రి పొంగులేటి ఆత్మీయంగా పలకరింపు**
**-పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి పొంగులేటి**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

చెల్లెమ్మా టీ ఇవ్వు.. నీకు అంతా శుభమే జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం నేలకొండపల్లిలో ఒక టీస్టాల్ ప్రారంభోత్సవంకు హజరైన సందర్భంగా సదరు టీస్టాల్ యజమాని అయిన మహిళను అప్యాయంగా పలకరించారు. దీంతో సదరు టీస్టాల్ యజమాని ఆనందోత్సవాలను వ్యక్తం చేసారు. అలాగే, రాజేశ్వరపురం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఇటీవల నేలకొండపల్లిలో మృతి చెందిన పాలడుగు పూర్ణచందర్‌రావు మృతిని పురస్కరించుకుని



మృతుడు పూర్ణచందర్‌రావు చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతేకాక, ఇటీవల భైరవునిపల్లిలో సతీవియోగంకు గురైన కాంగ్రేస్ నాయకుడు గోళ్ళ శ్రీనివాసరావును ఆయన పరామర్శించారు. అలాగే, చెన్నారం గ్రామంకు చెందిన కాంగ్రేస్ నాయకుడు చింతనిప్పు సైదులు కుమారుడి వివాహంను పురస్కరించుకుని నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ ఎంపిపి వజ్జ రమ్య, జిల్లా కాంగ్రేస్ నాయకులు తుళ్ళూరి బ్రహ్మయ్య, చావా శివరామకృష్ణ, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, వంగవేటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, బొడ్డు బొందయ్య, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, చెరువు స్వర్ణ, మామిడి వెంకన్న, గూడవల్లి రామబ్రహ్మం, గుండా బ్రహ్మం, మోర మల్లయ్య, సూరేపల్లి రామారావు, వడ్డె జగన్, జెర్రిపోతుల అంజనీ, బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి నాగరాజు, మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, మండల టిడిపి నాయకులు నల్లమాసు మల్లయ్య, పావులూరి వెంకటేశ్వరరావు, అక్కినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మా భూములను కాపాడండి సారూ..

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

అప్పలనర్సింహపురం గ్రామంలోని ఐరన్ ఫ్యాక్టరీ వలన వ్యవసాయ సాగు భూములు పనికి రాకుండా పోతున్నాయని ఆగ్రామ రైతులు పలువురు బాధిత రైతులు గురువారం హైదరాబాద్ లోని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను కల్సి ఐరన్ ఫ్యాక్టరీ పై ఫిర్యాదు చేసారు. ఫ్యాక్టరీ వలన రైతులు పడుతున్న బాధలను వారు అధికారులకు వివరించారు. ఈ విషయమై తగిన విచారణ జరిపి చర్యలు చేపడతామని అధికారులు బాధిత రైతులకు హామీ ఇచ్చారు. తమకు న్యాయం చేయకపోతే ఆంధోళన చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు అంజిబాబు, వెంకటనారాయణ, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నేను ప్రజల మనిషిని... ప్రజల కోసం పనిచేస్తా
## -మాజీ ఎమ్మెల్యే కందాళ వెల్లడి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

నేను ప్రజల మనిషిని, ప్రజల కోసమే నిరంతరం పని చేస్తానని పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి వెల్లడించారు. గురువారం ఇటీవల నేలకొండపల్లిలో మృతి చెందిన పాలడుగు పూర్ణచందర్‌రావు మృతిని పురస్కరించుకుని మృతుడి చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే, సదాశివపురం గ్రామంకు చెందిన చిన్నారికి నూతన పట్టు వస్త్రాలను ఆయన అందచేసారు. అంతేకాక, గువ్వలగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన పాలడుగు వెంకటేశ్వర్లు మృతిని పురస్కరించుకుని మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, ఎస్‌కే.హుస్సేన్, అనగాని నర్సింహరావు, కమదన ప్రవీణ్, మెల్లేపల్లి రమేష్, జానకిరామయ్య, బొలికొండ వెంకటనారాయణ, ఎస్‌కే.నిజాంఅలీ, నాగుల్‌మీరా, వేముల నరసయ్య, పాషా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 18 ఎంపిటిసి స్దానాలకు...94 పోలింగ్ కేంద్రాల గుర్తింపు



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మండలం లోని 18 ఎంపిటిసి స్దానాలకు గాను 94 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా అన్ని సిద్దం చేసినట్లు ఆయన చెప్పారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఆయన చెప్పారు. మండలం లోని పోలింగ్ కేంద్రాల పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని ఆయన చెప్పారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. గతంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలను స్దానిక ఉన్నత పాఠశాలలో రెండు, సింగారెడ్డిపాలెం పాఠశాలలో ఒక కేంద్రంను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. మండలం లోని పోలింగ్ కేంద్రాలు మొత్తం అదే స్దానంలో ఉన్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో మండల తహసీల్దార్ బి,మాణిక్యరావు, ఎంపివో సిహెచ్ శివ, మండల కాంగ్రేస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, సూరేపల్లి రామారావు, పఠానం నాగయ్య, కడియాల నరేష్, మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల బిజేపి నాయకులు సయ్యద్ మొహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# భలే బాలమేళా

**-రాష్ట్రంలో మొట్టమొదటి బాలమేళా నర్సాపురంలోనే**

**-నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో బాలమేళాలో ఉత్తమ పాఠశాలగా వైట్.నగరం**

**-బాలమేళా విజయవంతానికి కృషి చేసిన హెచ్ఎం బెక్కంటి, పలువురు పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భళారే అన్నట్లుగా బాలమేళాను నిర్వహించడం, బాలమేళా విజయవంతానికి కృషి చేయడం అభినందనీయమని పలువురు అధికారులు నర్సాపురం కాంప్లెక్స్ హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావును కాంప్లెక్స్ పరిధిలో ఉపాధ్యాయులను అభినందించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సూచనలతో జిల్లా విద్యశాఖాధికారి ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలం నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో బాలమేళాను నిర్వహించి గురువారం నర్సాపురంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ జిల్లా పరిషత్ మెమోరియల్ పాఠశాలలో బాలమేళా కార్యక్రమాన్ని కాంప్లెక్స్ హెచ్ఎం బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ బాలమేళా కార్యక్రమాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ... నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు బాలమేళా నిర్వహించి ఒక కార్యాచరణ ప్రకారం విద్యార్థులను బాలమేళాలో పాల్గొనేందుకు కృషి చేసిన అందరికి అభినందనలు అని, ఇటువంటి బాలమేళాలు నిర్వహించడం వలన విద్యార్థులకు విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను సాధించడానికి ఈ బాలమేళా దోహద పడుతుందని, జిల్లా కలెక్టర్ సూచనలతో మొట్టమొదటి సారిగా దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురంలో బాలమేళా నిర్వహించడం గొప్ప విషయంగా వారు కొనియాడారు. అనంతరం కాంప్లెక్స్ పరిధిలో ఉన్న 24 పాఠశాలలు ఎంపిక చేసిన విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితంలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను నిర్వహించారు.



**-ఉత్తమ పాఠశాలగా వైట్.నగరం :** నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని బాలమేళా కార్యక్రమంలో ఉత్తమ పాఠశాలగా వైట్ నగరం ప్రభుత్వ పాఠశాల అవార్డును కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా వైట్.నగరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దశంబాబును శాలువాతో సన్మానించి షీల్డ్ ప్రశంసాపత్రాన్ని అందించారు. బాలమేళాను విజయవంతం చేయడానికి కృషి చేసిన 24 పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు, నర్సాపురం హై స్కూల్ ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో మండల స్థాయిలో జరిగే బాలమేళాలో ఎంపిక చేసిన విద్యార్థులను జిల్లా స్థాయికు పంపనున్నట్లు ఎంఈవో సున్నం సమ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ దుర్గారావు, బాలమేళా రిసోర్స్ పర్సన్ టీం, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రత్నకుమారి, తదితర ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 19మంది మావోయిస్టులు లొంగుబాటు

**-సత్ఫలితాలు ఇస్తున్న ఆపరేషన్ చేయూత**

**-అనూహ్యంగా మావోయిస్టుల్లో మార్పులు**

**-జనజీవన స్రవంతిలో కలిసేందుకు మొగ్గు**

**-మావోయిస్టు రహిత భద్రాద్రికి సీఆర్‌పీఎఫ్ సేవలు అభినందనీయం**

**-జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

భద్రాచలం, ప్రభాతవార్త :



ఆపరేషన్ చేయూత సత్ఫలిస్తున్నాయని, అనూహ్యంగా మావోయిస్టుల్లో మార్పులు వస్తున్నాయని, కాలం చెల్లిన సిద్ధాంతాలతో ఒరిగేది ఏమీ లేదని గ్రహిస్తున్నారని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా పోలీసుల ఎదుట ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 19 మంది మావోయిస్టులు లొంగిపోయిన సందర్భంగా గురువారం భద్రాచలంలో ఏఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్‌రాజ్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా లొంగిపోయిన మావోయిస్టులు వివరాలను వెల్లడించారు. కాంకేర్ జిల్లాకు చెందిన డీవీసీఎం, అగ్రికల్చర్ టీం సౌత్ బస్తర్ డీవీసీ సభ్యుడు నరోటి మనీష్ అలియాస్ లోకేష్ అలియాస్ ఆకాష్, బీజాపూర్ జిల్లాకు చెందిన పీపీసీఎం, పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్ సభ్యుడు మడివి నంద, దంతెవాడ జిల్లాకు చెందిన పీపీసీఎం, పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్ సభ్యుడు మడివి హండా, బీజాపూర్ జిల్లాకు చెందిన పీఎం, పీఎల్‌జీఏ మొదటి బెటాలియన్ సభ్యుడు మడివి హడమ, సుక్మా జిల్లాకు చెందిన నిమ్మలగూడెం, ఆర్పీసీ మిలీషియా సభ్యుడు కలుమ ఐత, అదే మిలీషియా సభ్యుడు పోడియం సమ్మయ్య, బీజాపూర్ జిల్లా కంచాల ఆర్పీసీ మిలీషియా సభ్యుడు పోడియం సమ్మయ్య, అదే మిలీషియాకు చెందిన పోడియం నగేష్, సోడి హర్జాన్, పొడియం అడుమ, మడకం ఉంగా, కుంజం మాస, బీజాపూర్ జిల్లాకు చెందిన గోట్‌పల్లి ఆర్పీసీ మిలీషియా సభ్యుడు మిర్గం సుక్కయ్య, కొండపల్లి ఆర్పీసీ కొరియర్ మడివి ఇడుమయ్య, పాలగూడెం ఆర్పీసీ మిలీషియా సభ్యులు సల్వం వెంకట్, సల్వం శంకర్, సుక్మా జిల్లాకు చెందిన తాడ్మెట్ల ఆర్పీసీ కమిటీ సభ్యుడు మడివి కోస, తాడ్మెట్ల ఆర్పీసీ డీఏకేఎంఎస్ సభ్యుడు దిర్దో సూల, బీజాపూర్ జిల్లాకు చెందిన కోమటిపల్లి ఆర్పీసీ డీఏకేఎంఎస్ సభ్యుడు సోడి ఇడుమ లొంగిపోయారన్నారు.



జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జనవరి నెలలో చర్లలో అజ్ఞాత, లొంగిపోయిన మావోయిస్టుల కుటుంబసభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఎదుట లొంగిపోవడం వలన కలిగే ప్రయోజనాల తద్వారా ప్రభుత్వం కల్పించే పథకాలతో లబ్ది పొందాలని, కుటుంబసభ్యులతో కలిసి జీవనం గడపాలని పోలీసు అ ది. కా ం ు ల ు తెలియజేశారు. ఆ కార్యక్రమంలో 22 మంది మావోయిస్టులు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారన్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడిపాలనుకునే పార్టీ సభ్యులు వారి కుటుంబసభ్యుల ద్వారా గాని లేక స్వయంగా గాని, తమ దగ్గరలో గల పోలీసు స్టేషన్‌లో లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాధి, పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. ఈ సమావేశంలో ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, ఓఎస్డీ పరితోష్ పంకజ్, మణుగూరు డీఎస్పీ వీ.రవీంద్రరెడ్డి, సీఆర్పీఎఫ్ 141 బెటాలియన్ కమాండెంట్, భద్రాచలం నియోజకవర్గంలోని పోలీసుస్టేషన్‌ల ఎస్‌హెచ్‌వోలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ శాఖ ద్వారా జరిగే పనులు పూర్తి కావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన గ్రామాలలో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా జరుగుతున్న పనులు సంబంధిత ఇంజనీరింగ్ డీఈలు ఏఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత డీఈలు ఏఈలకు సూచించారు. గురువారం తన ఛాంబర్ లో ఇల్లందు సబ్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగము డి ఈ ఏ ఈ లతో డివిజన్లో జరుగుతున్న పనుల పురోగతిపై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన పనులు పెండింగ్లో లేకుండా ముఖ్యంగా కిచెన్ షెడ్ డైనింగ్ హాల్ తప్పనిసరిగా నిర్మాణం పూర్తి కావాలని, అలాగే అడిషనల్ క్లాస్ రూములు, పాఠశాలల కాంపౌండ్ వాల్ పనులు పూర్తిస్థాయిలో జరగాలని, వైరాలో గిరిజన భవనం, పాఠశాల డార్మెటరీ నిర్మాణానికి సంబంధించిన పనులు ఫిబ్రవరి 20వ తేదీ నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని, పనుల పట్ల నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్ల చుట్టూ తిరగకుండా వేరే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గుండాల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే సిబ్బంది నివాసగృహాల పనులు పూర్తయ్యేలా చూడాలని, గిరిజన గ్రామాలలో జరుగుతున్న రోడ్డు పనులు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పనులు మార్చి 31 నాటికి పూర్తి కావాలని అన్నారు. పనులు పూర్తయిన వెంటనే దానికి సంబంధించిన ఎంబీఏ రికార్డు వెంటనే కార్యాలయానికి అందజేయాలని, పురోగతిలో ఉన్న పనులు అన్ని పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలు, అంగనవాడి సెంటర్ల మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి ఈ రాజు, ఏ ఈ లు శ్రీకాంత్, హిమజ, విజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

చర్ల, ప్రభాతవార్త :



గురువారం చర్ల మండలం చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక రీచ్ లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇసుక రీచ్ లలో స్టాక్ రిజిస్టర్ను మరియు స్టాక్ పాయింట్ ను పరిశీలించారు. ఇసుక రీచ్ లో లోడింగ్ చేస్తున్న ట్రాక్టర్ మరియు లారీల లోడింగ్ వివరాలను అక్కడ పని చేస్తున్న వారిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక రీచ్ లో రోజువారీ ఎన్ని లారీలు లోడింగ్ అవుతున్నాయి అని గ్రూప్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక రిచ్ లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. సొసైటీ సభ్యుల పని వేళలు మరియు వే బిల్లుల తనిఖీ సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అనుమతుల్లేకుండా ఇక ఇసుక ఎవరైనా తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల్లేకుండా ఇసుక తీసుకువెళ్లకూడదన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చర్ల తాసిల్దార్ ఎం శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఏ కష్టం వచ్చినా గుర్తొచ్చేది ఎర్రజెండానే

- సమ సమాజ స్థాప... సోషలిస్టు రాజ్యమే సీపీఐ లక్ష్యం
- ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపీ
- రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోంది

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*

రాజ్యాంగంపై, ప్రజాస్వామ్యంపై గౌరవంలేని పాలకుల చేతిలో దేశం మగ్గుతోందిని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని వాసవి బాంకెట్ హాల్ లో సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సభ్యులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూల్చేసే పనిలో కేంద్ర బీజేపి ప్రభుత్వం ఉందని, అధికారం కోసం బిజెపి ఎంతకైనా తెగిస్తున్నారుని, అందులో భాగంగానే అక్రమ కేసులు పెట్టీ సీబీఐ, ఈ డి ద్వారా దాడులు జరుపుతూ ప్రతి పక్షాలను భయపెడుతున్నారుని విమర్శించారు. మావోయిస్టులును మార్చ్ వరకు లేకుండా చేస్తాం అని అమిత్ షా ప్రకటన వెనక ఆంతర్యం ఏంటి అని, ప్రశ్నించే గొంతుకులను నలిపివేయటమే బిజెపి ఎజెండాగా పెట్టుకుందని విమర్శించారు. పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, ప్రజలకు ఏ కష్టమొచ్చినా గుర్తొచ్చేది ఎర్ర జెండానేని అన్నారు. సమ సమాజ స్థాపనసోసిలిస్టు రాజ్య సాధనే కమ్యూనిస్టుల లక్ష్యం అని, అందుకోసం ఎటువంటి త్యాగాలకైనా వెనకాల పోమని స్పష్టం చేశారు. స్థానిక సంస్థలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిపిఐ సిద్ధంగా ఉందని, పొత్తులు సర్దుబాట్లు ఎన్నికల వచ్చినప్పుడు నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి పంచాయతీలో సిపిఐ కి ప్రాతినిధ్యం వచ్చే విధంగా కార్యకర్తలు నాయకులు కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే జిల్లా వ్యాప్తంగా సిపిఐ శత వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని, శతవసంతాల వేడుకలతో పార్టీ ప్రజా సంఘాలను మరింత బలోపితం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సర్ రెడ్డి పుల్లారెడ్డి, సలీం, కే సారయ్య, కల్లూరి వెంకటేశ్వరరావు, కమటం వెంకటేశ్వర్లు, మున్నా లక్ష్మీకుమారి, నారాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, దేవరకొండ శంకర్, పట్టణ మండల కార్యదర్శులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, బంధం నాగయ్య, గుగులోత్ రామ్ చందర్, డి సుధాకర్, జి రామకృష్ణ, సతీష్, బుర్ర కేశవ రావు, నారాయణ, ఎండి యూసుఫ్, ధర్మ, గోగ్గిల కృష్ణ, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి

### - విచ్చలవిడిగా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు

*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*



ఏడాది కాలంగా నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలకు రక్షణ కరువైందని జైభీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఇటీవల కాలంలో నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలను యదేచ్చగా ఆక్రమించుకుంటూ, అక్రమ వెంచర్లు, అక్రమ అపార్ట్మెంట్లు నిర్మాణాలు చేస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిదంగా అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రాజకీయ నాయకుల ఒత్తిడితో ఏవిధమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. పాల్వంచలో కలెక్టర్ కార్యాలయానికి ఎదురుగా సర్వే నెంబర్ 444 మరియు దానికి అనుభందం గా కొన్ని బై నెంబర్లను తీసుకొని అక్రమ వెంచర్లు వేయడం, చుట్టూ పక్కల ప్రాంతంలో కొంతమంది మనుషులను ఏర్పాటు చేసుకొని అనుమతులు లేని నిర్మాణాలు చేస్తున్నా రెవిన్యూ, మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. గతంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న స్థలాలు ప్రభుత్వ స్థలాలని కూల్చివేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.